ప్రో॥ యెనుముల చిరంజీవి 8985919087 8096949006 9133886993
YVR ఫామ్స్ నాటుకోళ్ళు & కౌజు పిట్టలు
హోల్‌సేల్ వ్యాపారం
ఆసిల్ నాటుకోడి పిల్లలు, కడక్‌నాథ్ గిన్నెకోడి, కౌజు పిట్టలు, టర్కి పిల్లలు అమ్మబడును.
యూనియన్ బ్యాంక్ ఎదురు, పొన్నపల్లి, చెరుకుపల్లి (మం), బాపట్ల జిల్లా.
కె.వి.పి. కాలనీ ఎదురు, లాల్‌పురం రోడ్, చుట్టుగుంట, గుంటూరు.
పవర్ గ్రిడ్ ప్రక్కన, మటన్ షాపుల దగ్గర, నున్న, విజయవాడ.
ఆర్డరుపై డోర్ డెలివరి సౌకర్యం కలదు.



ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక



లక్ష్యం సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో ప్రత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్ రీజనల్ మేనేజర్, సెల్: 6304220819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
జె.మోహన్ జనరల్ మేనేజర్, సెల్: 7093410700



ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:276 శనివారం ,29-11-2025 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


# అమరావతి అన్ స్టాపబుల్






- బ్యాంకుల ప్రధాన కార్యాలయాలతో ఆర్థిక కేంద్రంగా అమరావతి
- పూర్వోదయ స్కీంతో రాష్ట్రానికి చేయూతనివ్వండి
- పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుకు సాయం అందించండి.
- కేంద్ర సహకారంతో... దేశ ప్రగతికి బ్యాక్ బోన్ గా ఏపీ
- అమరావతి రైతులకు క్యాపిటల్ గెయిన్స్ గడువు పొడిగించండి
- జాతీయ బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- రాజధానిలో అంతర్జాతీయ ప్రమాణాలతో కాస్మోస్ ప్లానెటోరియం నిర్మాణానికి ఎంఓయూ

**అమరావతి, నవంబర్ 28 (లక్ష్యం ప్రతినిధి) :** రైతుల త్యాగం... కేంద్ర ప్రభుత్వ సహకారం, పక్కా ప్రణాళికతో అమరావతి ఆన్ స్టాపబుల్ గా అభివృద్ధి సాధిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. గత పాలకుల విధ్వంసం తర్వాత వెంటిలేటర్ మీదున్న రాష్ట్రాన్ని బయటకు తీసుకురావడానికి కేంద్రం పూర్తి స్థాయిలో సహకారం అందించిందని సీఎం అన్నారు. రాజధానిలో ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. రాజధానిలో అంతర్జాతీయ ప్రమాణాలతో ప్లానెటోరియం నిర్మాణానికి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, చంద్రబాబు సమక్షంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ సంస్థ-సీఆర్డీఏలు ఎంఓయూ కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రధాని మంత్రి చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ పనుల్ని ప్రారంభించాం. ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనులు స్పీడ్ అందుకున్నాయి. పనులు ఈ స్థాయిలో జరుగుతున్నాయంటే దానికి కారణం కేంద్ర నిర్మలా సీతారామన్. 2014-19 మధ్య పనులు స్పీడప్ చేసే సమయంలో ప్రభుత్వం మారింది. ఆ తర్వాత ఐదేళ్ల పాటు విధ్వంసం జరిగింది. పనులను మళ్లీ రీ-స్టార్ట్ చేశాం. రూ.15 వేల కోట్లను రాజధాని పునర్నిర్మాణానికి కేటాయించారు. నిధులకు ఇబ్బంది లేకుండా సహకరించిన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కు ధన్యవాదాలు. జీఎస్టీ-2.0 సంస్కరణల్ని అమలు చేసిన తీరు అధ్బుతం. జీఎస్టీ సంస్కరణలతో ఆర్థిక వ్యవస్థ పెరగటంతో పాటు సామాన్యులకూ లబ్ది కలిగింది. ఆశ వదులుకున్న పోలవరాన్ని పునర్ నిర్మాణం చేస్తున్నాం. కొత్త ధయాఫ్రం వాల్ నిర్మాణానికి రూ.1000 కోట్లు మంజూరు చేసిన కేంద్రానికి ధన్యవాదాలు. ప్రతీ ఇంట్లో మహిళలే ఆర్థిక మంత్రులు. మన దేశానికి కూడా మహిళే ఆర్థిక మంత్రిగా ఉన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడంలో ఆమె అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్నారు. దేశాన్ని ప్రధాన మంత్రి అగ్రస్థానానికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తుంటే... ఆర్థికమంత్రి కూడా ఆదే స్థాయిలో సహకరిస్తున్నారు. బ్యాంకులన్నింటికీ ఒకేసారి శంకుస్థాపన చేయాలని నిర్మలా సీతారామన్ ఇక్కడకు వచ్చారు. 15 ప్రభుత్వ రంగ బ్యాంకులు బీమా సంస్థలు అమరావతిలో ప్రధాన కార్యలాయాల భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉంది. రూ.1,334 కోట్లతో బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు అవుతున్నాయి. బ్యాంకులు, బీమా కంపెనీల ఏర్పాటుతో 6,556 మందికి ఉద్యోగాలు కూడా వస్తాయి. అమరావతి సహా రాష్ట్రాభివృద్ధికి బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు సహకరించాలని కోరుతున్నాం."అని సీఎం చెప్పారు.

**అమరావతి అభివృద్ధి గని**

"అనేక ఇబ్బందుల మధ్య రాష్ట్రం ఏర్పడింది. విభజన జరిగింది, రాజధాని లేదు...నాలెడ్జ్ ఎకానమీ హైదరాబాద్ కే పరిమితం అయింది. విభజనతో పాటు.. గత పాలకుల వల్ల ఐదేళ్ల పాటు అమరావతికి జరిగిన విధ్వంసం వల్ల చాలా ఇబ్బందులు వచ్చాయి. ఈ క్రమంలో వెంటిలేటర్ మీదున్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించిన ఘనత కేంద్రం... కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దే. రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరగాలి. కేంద్రం తెస్తున్న ప్రతి సంస్కరణలను అమలు చేస్తూ... ఆ పథకాల ద్వారా అభివృద్ధి జరిగేలా...ప్రజలకు మేలు జరిగేలా చూస్తున్నాం. అమరావతిలో రూ. 56 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించాం. సీడ్ యాక్సెస్ రోడ్ పూర్తి కానుంది. అమరావతికి 7 జాతీయ రహదారులు అనుసంధానం చేశాం. అమరావతి ప్రాంతానికి రైల్వే లైన్ రాబోతోంది. భారత దేశం గర్వ పడే విధంగా అమరావతి రూపుదిద్దుకుంటుందనే గ్యారెంటీ ఇస్తున్నాం. గ్రీన్ కవర్, నెట్ జీరో వంటి కొత్త విధానాలను అమరావతికి, రాష్ట్రానికి తెస్తున్నాం. విట్, ఎస్ఆర్ఎం, ఎన్ఐడీ, బిట్స్ పిలానీ వంటి వాటితో పాటు... ప్రపంచంలోని బెస్ట్ యూనివర్శిటీలన్నీ అమరావతికి రానున్నాయి. అలాగే క్వాంటం వ్యాలీ రాబోతోంది.

# అమరావతి నిర్మాణం ఓ యజ్ఞం

- ఏపీని అన్ని రకాలుగా సహకారం అందిస్తున్నాం
- రాయలసీమ అభివృద్ధికి పూర్వోదయ స్కీమ్ కింద ప్రతిపాదనలు బాగున్నాయి
- అమరావతికి ఆర్థిక భరోసా కోసమే బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- రాజధానిలో బ్యాంకులు, బీమా కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



# గోవా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో రాష్ట్ర శకటానికి ప్రథమ బహుమతి

## సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కే.ఎస్. విశ్వనాథన్ వెల్లడి




అమరావతి, నవంబర్ 28 (లక్ష్యం ప్రతినిధి) : ఈ నెల 20 నుండి 28 వరకు గోవాలో నిర్వహించిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవం-2025 లో ప్రదర్శించిన రాష్ట్ర శకటం మొదటి బహుమతిని కైవసం చేసుకుందని రాష్ట్ర చలన చిత్ర టి.వి, నాటకరంగ అభివృధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ చలనచిత్ర వేడుకల్లో వివిధ రాష్ట్రాల నుండి మొత్తం 20 శకటాలు ఈ ప్రదర్శించడం జరిగిందన్నారు. ఉత్సవాలు ముగింపు రోజైన శు క్రవారం శకటాలకు ప్రదర్శనల ఆధారంగా మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రకటించారన్నారు. ఇందులో మొదటి బహుమతి పొందిన మన రాష్ట్ర శకటం ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర టి.వి మరియు నాటకరంగ అభివృధి సంస్థ నుండి మొట్ట మొదటి సారిగాది హియర్ బీట్ ఆఫ్ ఇండియన్ సినిమా అండ్ టూరిజం ఇతి వృత్తంతో ప్రత్యేక శకటం 20 మంది డూప్ లైవ్ నటీ, నటులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి చిత్రోత్సవాల్లో కనువిందు చేసినందుకు రాష్ట్ర శకటానికి మొదటి బహుమతి లభించగా,

# సీఎం నేతృత్వంలో ఏపీ శరవేగంగా అభివృద్ధి

- ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ కు కృతజ్ఞతలు
- వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్

**అమరావతి, నవంబర్ 28 (లక్ష్యం ప్రతినిధి) :** పలు బ్యాంకులు, ఆర్థిక సంస్థల శంకుస్థాపన నూతన అమరావతి ఆవిర్భానికి తార్కాణమని భాజపా జాతీయ కార్యదర్శి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి వైపు దూసుకుపోతోందని చెప్పేందుకు శు క్రవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతులమీదుగా ఇక్కడ శంకుస్థాపన జరగడమే ఇందుకు నిదర్శనమన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో అమరావతి అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వ కృషి, ప్రధాని నరేంద్ర మోదీ పూర్తి సహాయ, సహకారాలతో అమరావతిలో కుంటుపడిన అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ముంబయి మాదిరిగానే అమరావతి మరో అర్థిక రాజధారి అవుతుందని తెలిపారు పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు. బీమా కంపెనీల నిర్మాణాలతో బ్యాంకుల మధ్య సమన్వయం పెరుగుతుందని, రుణాల మంజూరు సులువుగా ఉంటుందన్నారు. అమరావతి రైతులకు మరిన్ని ప్రయోజనాలు లభిస్తాయన్న ఆశాభావాన్ని మంత్రి సత్యకుమార్ వ్యక్తంచేశారు. శంకుస్థాపన కార్యక్రమానికి బ్యాంకుల సీఎండీలు ముంబయి నుంచి అమరావతికి తరలిరావడం శు భపరిణామమన్నారు. బ్యాంకుల కార్యకలాపాల్లో అమరావతికి మరింత ప్రాధాన్యం పెరగబోతుందన్నారు.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు రెండు నెలలు పొడిగింపు

**విజయవాడ, నవంబర్ 28 (లక్ష్యం ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో రెండు నెలలు పాటు డిసెంబర్ 01. 2025 నుండి జనవరి 31, 2026 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గాని ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే.ఎస్. విశ్వనాథన్ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం నవంబర్, 30 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే మరో రెండు నెలలు పాటు డిసెంబర్ 01. 2025 నుండి జనవరి 31, 2026 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు తెలియజేశారు.

# 77 అడుగుల రాముడి విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రధానమంత్రి

**గోవా నుంచి :**

దక్షిణ గోవా కనకోన పట్టణంలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ పార్టగాలి జీవోత్తం మఠంలో ఏర్పాటు చేసిన 77 అడుగుల ఎత్తైన శ్రీరాముని కంచు విగ్రహాన్నిప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ఆవిష్కరించారు. మఠం 550వ వార్షికోత్సవం సందర్భంగా ఈ విగ్రహావిష్కరణ జరిగింది. సాధువులు, సంతులతో తనకున్న ఆధాత్మిత అనుబంధాన్ని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ప్రజలు తమ సంస్కృతితో మమేకమయ్యేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు

# ఇకపై చేనేత, హస్త కళా రూపాలు, జీసీసీ ఉత్పత్తుల అమ్మకాలన్ని ఒకేచోట



- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత
- ఈ ఉత్పత్తులు ఒకేచోట విక్రయించేలా వాణిజ్య సముదాయాల ఏర్పాటు
- అరకు కాఫీ ఉత్పత్తులు కూడా లభ్యం
- దేశంలో తొలి విడతగా 5 ప్రధాన నగరాల్లో...
- ఏపీలో విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిలో ఏర్పాటు
- వచ్చే నెల 20 నుంచి తిరుపతిలో చేనేత, హస్త కళల ఎగ్జిషన్
- 8 నుంచి లేపాక్షి వారోత్సవాలు : మంత్ర సవిత

**అమరావతి, నవంబర్ 28 (లక్ష్యం ప్రతినిధి) :** ఒకే చోట ఆప్కో, లేపాక్షి, జీసీసీ ఉత్పత్తులను విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా ఆప్కో, లేపాక్షి, అరకు కాఫీతో కూడిన జీసీసీ ఉత్పత్తుల వాణిజ్య సముదాయాన్ని ఏర్పాటు చేయనున్నామన్నారు. ఇటువంటి వాణిజ్య సముదాయాలను తొలి విడతగా దేశంలోని అయిదు ప్రధాన నగరాల్లో ఏర్పాటు చేయనున్నామన్నారు. దీనిలో భాగంగా ఏపీలో మూడు చోట్ల నెలకొల్పనున్నట్లు వెల్లడించారు. రాబోయే ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని తిరుపతిలో వచ్చే నెల 20 నుంచి చేనేత, హస్త కళల ఎగ్జిబిషన్ ను నిర్వహించనున్నామన్నారు. దేశ వ్యాప్త లేపాక్షి వారోత్సవాల్లో భాగంగా ఏపీలో వచ్చే నెల ఎనిమిదో తేదీ నుంచి 14వ తేదీ వరకూ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజయవాడలోని ఓ హెూటల్ లో ఏపీ చేనేత, హస్తకళల అభివృద్ధి గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్లా, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖారాణి, లేపాక్షి ఎండీ విశ్వతో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత శు క్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. చేనేతలకు, హస్త కళాకారులకు, గిరిజనులకు ఆర్థిక భరోసాతో కూడిన జీవనం అందించడమే సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా చేనేత, హస్త కళలు, అరకు కాఫీతో కూడిన జీసీసీ ఉత్పత్తులు ఒకే వాణిజ్య సముదాయంలో లభ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలన్న సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. దీనిలో భాగంగా చేనేత, హస్త కళారూపాలు, అరకు కాఫీతో పాటు జీసీసీ ఉత్పత్తులు ఒకేచోట లభ్యమయ్యేలా వాణిజ్య సముదాయాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. తొలి విడతగా దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, హైదరాబారాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిలో ఇటువంటి వాణిజ్య సముదాయాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుంటున్నట్లు వెల్లడించారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని మంత్రి ఆదేశించారు.

**20 నుంచి తిరుపతిలో చేనేత, హస్త కళల ఎగ్జిషన్**

రాబోయే ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని తిరుపతిలో చేనేత, హస్త కళల ఎగ్జిషన్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఇప్పటికే విజయవాడ, గుంటూరు, రాజమండ్రిలో చేనేత, హస్త కళల ఎగ్జిషన్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఎగ్జిబిషన్లకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా

# దిత్వా తుపాను ప్రభావం తో రెండు రోజులు రాష్ట్రంలో వర్షాలు

**అమరావతి, నవంబర్ 28 (లక్ష్యం ప్రతినిధి) :** నైరుతి బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో 'దిత్వా' తుపాను ఉత్తర-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రస్తుతానికి ఇది పుదుచ్చేరికి 410 కి.మీ., చెన్నైకి 510 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందన్నారు. తుపాన్ గడిచిన 6 గంటల్లో 3కి.మీ వేగంతో కదిలిందని వెల్లడించారు. ఎల్లుండి తెల్లవారుజామునకు తీవ్రవాయుగుండంగా తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తాంధ్ర తీరాలకు చేరుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. మంగళవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని హెచ్చరించారు.దీని ప్రభావంతో రేపు, ఎల్లుండి దక్షిణకోస్తా, రాయలసీమ ప్రాంతంలో అక్కడక్కడ భారీ వర్షాలు, కొన్నిచోట్ల అతిభారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. 'దిత్వా' తుపాను ప్రభావం చూపే అవకాశం ఉన్న ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామన్నారు. సహాయక చర్యలకోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉంచామని ప్రఖర్ జైన్ తెలిపారు.దక్షిణకోస్తా తీరం వెంబడి గంటకు 50-70కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని ప్రజలు చెట్ల క్రింద నిలబడరాదన్నారు. ప్రజలు అత్యవసర సహాయం కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని టోల్ ఫ్రీ నెంబర్లు 1070, 112, 18004250101 నెంబర్లు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రానున్న రెండు రోజులు వాతావరణ వివరాలు క్రింది విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు.

**శనివారం :**

చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలుబీ ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

బాపట్ల, పల్నాడు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

**ఆదివారం :**

ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు.

# అమరావతి అన్ స్టాపబుల్



(మొదటిపేజీ తరువాయి )

అలాగే ఇప్పుడు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ప్లానిటోరియం ఏర్పాటు చేసేలా ఒప్పందం కుదుర్చుకోవడం ఆనందంగా ఉంది. 2047 నాటికి దేశం నెంబర్-1గా నిలుస్తుంది. ఈ ప్రగతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గణనీయమైన పాత్ర పోషిస్తుంది. రాష్ట్ర నిర్మాణాన్ని జీరోతో మొదలు పెట్టాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తాం.. 2028 నాటికి అమరావతికి ఓ రూపు వస్తుంది. విశాఖ హక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో ఏర్పాటైన విశాఖ ఉక్కును కేంద్రం నిలబెట్టింది. సెంటిమెంటును కాపాడింది. గూగుల్ డేటా సెంటర్ విశాఖకు రావడానికి ప్రధాని ఆశీస్సులు.. నిర్మలా సీతారామన్ సహకారం ఉంది."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**రాష్ట్రాన్ని కరవు రహితంగా చేసేలా ప్రణాళికలు**

"గోదావరి-కృష్ణా నదుల అనుసంధానం చేయాల్సి ఉంది. రాష్ట్రాన్ని కరవు రహితంగా ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. పోలవరం-నల్లమల ప్రాజెక్టును 3 ఏళ్లల్లో పూర్తి చేస్తే రాష్ట్రం మొత్తం సస్యశ్యామలం అవుతుంది. వృధాగా సముద్రంలోకి పోతున్న నీళ్లతో ఈ ప్రాజెక్టుకు ప్రణాళికలు రూపొందించాం. దీనికి కేంద్రం సహకరించాలని కోరుతున్నాం. అలాగే రాయలసీమ డ్రాట్ మిటిగేషన్ ప్రాజెక్టుకు సహకారం అందించాలని కోరుతున్నా. పూర్వోదయ స్కీంకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయి. ఈ స్కీం అమలుపై ఈ ఏడాదిలో ఓ రూపుకు తెస్తాం. కేంద్ర ప్రభుత్వం ఐదేళ్లు సహకరిస్తే... ఆ తర్వాత దేశ ప్రగతికి బ్యాక్ బోన్ గా మేం నిలుస్తాం."అని ముఖ్యమంత్రి కోరారు.

**అమరావతి రైతుల త్యాగాలను మరువలేం**

"అమరావతి రైతుల త్యాగాన్ని మరువలేం. అమరావతి కోసం పోరాటాలు చేశారు. వారిని అభినందిస్తున్నా. రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అవస్థలు పడ్డారు. రాజధాని నిర్మాణానికి అమరావతి రైతులు పూర్తిగా సహకరించారు. 29వేల మంది రైతులు 34 వేల ఎకరాల భూమిని ఇచ్చారు. ప్రపంచంలో ల్యాండ్ పూలింగ్ లాంటి అద్భుతమైన విధానం అమలు చేసిన ఏకైక ప్రాంతం అమరావతి. గత ప్రభుత్వ విధానాల కారణంగా రైతులకు రావాల్సిన క్యాపిటల్ గెయిన్స్ అందుకోలేక పోయారు. క్యాపిటల్ గెయిన్స్ గడువును మరి కొంత కాలం పొడిగించాలి. క్యాపిటల్ గెయిన్స్ ప్రయోజనాలను రైతులు పొందేలా చూడాలి. ఈ అంశంపై కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టి సారించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నా. ఇవన్నీ జరిగితే... అమరావతి అన్ స్టాపబుల్."అని సీఎం చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని, మంత్రులు నారా లోకేష్, నారాయణ, పయ్యావుల, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, గుంటూరు జిల్లా కలెక్టర్ సహా రాజధాని రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**శంకుస్థాపన చేసిన బ్యాంకులు, బీమా కంపెనీల వివరాలివి:**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ,,కెనరాబ్యాంక్,బ్యాంక్ ఆఫ్ బరోడా,ఐడీబీఐ,ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ,ఇండియన్ బ్యాంక్,యూనియన్ బ్యాంక్,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,పంజాబ్ నేషనల్ బ్యాంక్,బ్యాంక్ ఆఫ్ ఇండియా ,ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్,ఆప్కాబ్,నాబార్డ్,ఎల్ఐసీన్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్.

# సీఎం నేతృత్వంలో ఏపీ శరవేగంగా అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి )

కూటమి ప్రభుత్వం అర్థికంగా బలోపేతమయ్యేందుకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సహకరిస్తుండడంపై మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. పీఎం నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నేతృత్వంలోని డబుల్ ఇంజన్ సర్కారువల్ల అనతికాలంలోనే అమరావతి అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందన్న నమ్మకాన్ని మంత్రి సత్యకుమార్ వ్యక్తం చేశారు.

# కోనయపాలెం ప్రజా దర్బార్ పాల్గొన్న విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ నియోజకవర్గ నవంబర్ 28 లక్ష్యం న్యూస్**

చందర్లపాడు మండలం కోనయపాలెం గ్రామంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఏ పి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు మరియు కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా వినేందుకు, వెంటనే పరిష్కార దిశగా చర్యలు చేపట్టేందుకు ఈ ప్రజా దర్బార్‌ను నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు.ప్రతి సమస్యకు తక్షణ స్పందన ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ప్రతి సమస్యను పరిష్కరించేందుకు అధికారులను నేరుగా ప్రజల వద్దకు తీసుకువస్తూ ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని పేర్కొన్నారు. సామాన్య మానవుడు ఎక్కడ ఇబ్బంది పడకుండా, సులభంగా తన సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు.రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ అభివృద్ధి మరియు సంక్షేమాలను రెండు కళ్లుగా భావించి సమన్వయంతో పాలన సాగిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ని మర్యాదపూర్వకంగా కలసి నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అంశాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లినట్లు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వివరించారు.వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం, అడవి ఆవుల సమస్య, నియోజకవర్గంలోని వివిధ ఎత్తిపోతల పథకాలు, అలాగే రైతన్న పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎంనారా చంద్రబాబునాయుడు దృష్టికి దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. వీటిపై అతి త్వరలోనే పురోగతి ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజలతో ప్రభుత్వం %-% నేరుగా సంభాషణప్రజా దర్బార్‌లో గ్రామస్తులు తమ సమస్యలను అధికారులకు తెలియజేయగా, వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ప్రజలతో ప్రభుత్వం మధ్య నేరుగా అనుసంధానాన్ని మరింత బలోపేతం చేస్తోందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కోటా వీరబాబు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మన్ వాసిరెడ్డి ప్రసాద్, కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా పశు వైద్య శిబిరం పూండ్ల గ్రామం



**బాపట్ల రూరల్ నవంబర్ 28 (లక్ష్యం న్యూస్):**

బాపట్ల జిల్లా పూండ్ల గ్రామంలో పశుసంవర్ధక శాఖ మరియు శ్రీ సత్య సాయి సేవ సంస్థల గ్రామ సేవల విభాగము సంయుక్తంగా ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు, బాపట్ల మరియు విశ్రాంత జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు మేలు జాతి పశువులను పెంచుకోవడంతో పాటుగా పోషక విలువలు ఉన్న దానా అందించాలని సూచించారు. పాడి రైతులందరూ పశువులలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి సకాలంలో వైద్యం చేయించుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో 70 పశువులకు గర్భకోశ వైద్య చికిత్సలు, 180 పశువులకు సాధారణ వైద్య పరీక్షలు చేశారు. 200 గొర్రెలకు, 120 దూడలకు నట్టల నివారణ మందులు ఉచితంగా అందజేశారు. విశ్రాంత అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పున్నయ్య శాస్త్రి గారు ఈ శిబిరానికి ఉచితంగా మందులను అందించినారు. ఈ శిబిరంలో భాగంగా జామ మొక్కలను శ్రీమంతెన నాగరాజు , బుద్ధం వారు పాడి రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ ఎం. రేచల్ దివ్య, డాక్టర్ కిరణ్, డాక్టర్ అన్సారి, శ్రీ సత్య సాయి సేవా సమితి సభ్యులు బాపట్ల మరియు కర్లపాలెం, గ్రామ సేవల విభాగం బాపట్ల జిల్లా ఇన్చార్జి వారు మరియు పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై చేనేత, హస్త కళా రూపాలు, జీసీసీ ఉత్పత్తుల అమ్మకాలన్ని ఒకేచోట

(మొదటిపేజీ తరువాయి )

లక్షలాది మంది ప్రజలు తిరుపతికి తరలొస్తారన్నారు. ఈ ఉత్సవాలను దృష్టిలో పెట్టుకుని వచ్చే నెల 20 నుంచి జనవరి పదో తేదీ వరకూ 22 రోజుల పాటు చేనేత, హస్త కళల ఎగ్జిషన్ నిర్వహించనున్నామని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటి నుంచే చేపట్టాలని చేనేత, లేపాక్షి అధికారులను మంత్రి సవిత ఆదేశించారు.

**వచ్చే నెల 8 నుంచి లేపాక్షి వారోత్సవాలు**

వచ్చే నెల ఎనిమిదో తేదీ నుంచి దేశ వ్యాప్తంగా లేపాక్షి వారోత్సవాలు నిర్వహించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో లేపాక్షి ఉత్సవాలు నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. కడపలో జరిగే లేపాక్షి ఉత్సవాల్లో వచ్చే నెల 11వ తేదీన తాను పాల్గొనబోతున్నట్లు మంత్రి సవిత తెలిపారు. రాష్ట్రంలో నిర్వహించే లేపాక్షి వారోత్సవాలు ఘనంగా జరిపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో చేనేత, లేపాక్షి అధికారులు పాల్గొన్నారు.



# గోవా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో రాష్ట్ర శకటానికి ప్రథమ బహుమతి

(మొదటిపేజీ తరువాయి )

రెండో బహుమతి కర్నాటకకు చెందిన హెూమబుల్ మూవీ మేకర్స్ కు, మూడవ బహుమతి గోవాకు చెందిన వేవ్స్ ఓటీటీ శకటాలకు లభించిందన్నారు. మన శకటంలో ముఖ్యంగా రాష్ట్రంలోని సినిమా షూటింగ్ లొకేషన్లకు సంబంధించిన గండికోట, అరకు, బొర్రా గుహలు, పాపికొండలు, లేపాక్షి నంది, క్యాపిటల్ సిటీ అఫ్ అమరావతి, ఎర్రమట్టి దిబ్బలు తదితర అందమైన అటవీ పర్యాటక ప్రాంతాలను శకటంలో ప్రదర్శించారన్నారు. రాష్ట్ర శకటం మొదటి బహుమతికి ఎంపిక కావడం పట్ల ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర టి.వి మరియు నాటకరంగ అభివృధి సంస్థ మేనేజర్ ఎం. శ్రీనివాస్ నాయక్, సిబ్బంది, శకట రూపకర్త శిరీష అడ్వర్టైజ్ మెంట్ మేనేజింగ్




డైరెక్టర్ పి. గురుబాబు లను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ అభినందించారు.

# అమరావతి నిర్మాణం ఓ యజ్ఞం

(మొదటిపేజీ తరువాయి )

**అమరావతి, నవంబరు 28 (లక్ష్యం ప్రతినిధి) :**

పూర్వోదయ పథకంలో రాయలసీమ అభివృద్ధికి రాష్ట్ర ప్రణాళికలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రశంసలు కురిపించారు. పూర్వోదయ పథకం కింద 9 జిల్లాల అభివృద్ధికి సహకరిస్తామని ఆమె స్పష్టం చేశారు. రాజధానిలో 15 బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేసిన అనంతరం రైతులను ఉద్దేశించి ప్రసంగించిన కేంద్ర ఆర్థిక మంత్రి 9 జిల్లాల్లోని ఉద్యాన ఉత్పత్తులను ఇతర రాష్ట్రాల మార్కెట్ లకు తరలించేందుకు వీలుగా బ్యాంకులు సహకరించాలని ఆదేశించారు. కేవలం కిసాన్ క్రెడిట్ కార్డు రుణాలకే పరిమితం కావొద్దని జాతీయ బ్యాంకులకు సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్, ప్యాకింగ్, కోల్డ్ చెయిన్ లాంటి పరిశ్రమలకూ చేయూత ఇవ్వడం ద్వారా రైతులకు సహకరించాలని అన్నారు. మహారాష్ట్ర నుంచి అరటి, తమిళనాడు నుంచి కొబ్బరి లాంటి ఉత్పత్తులు ముంబై, ఢిల్లీ లాంటి ప్రాంతాలకు రైళ్లలో తరలిస్తున్నారని
రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో పండే ఉద్యాన పంట ఉత్పత్తుల విషయంలోనూ ఇదే తరహాలో రైతులకు సహకారం అందించాలని స్పష్టం చేశారు. దేశానికి పౌష్టికాహారం అందించే రైతులకు దానికి మించి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని జాతీయ బ్యాంకుల ఛైర్మన్లు, ఎండీలకు సూచించారు. అలాగే రాజధాని అమరావతి నిర్మాణం కోసం భూములు త్యాగం చేసిన రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవడం బ్యాంకుల బాధ్యత అని పేర్కొన్నారు. పూర్వోదయ స్కీమ్ కింద రాయలసీమ జిల్లాలు ప్రకాశం జిల్లాల్లో ఉద్యాన పంటల అభివృద్ధికి, రహదారులు, సాగునీటి ప్రాజెక్టుల కోసం ఏపీ ప్రణాళికలు రూపొందించింది. ఈ పథకంలో భాగంగా అభివృద్ధి రూ.39 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది.

**అమరావతికి ఆర్థిక భరోసాగా బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం ఓ యజ్ఞమని నిర్మలా సీతారామన్ అన్నారు. రాజధాని పనుల రీస్టార్ట్ సంతోషదాయకమని వ్యాఖ్యానించారు. నిర్మాణ పనులకు ప్రధాని మోదీ కూడా సహకరిస్తున్నారని.. ఇంత పెద్ద నగరానికి ఆర్థికంగా భరోసాగా ఉండాలన్న నిర్ణయంతోనే ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు అవుతున్నాయని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. రాజధానిలో ఒకే చోట బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు ఉండటం అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ గురించి ప్రధాని మోదీ వద్ద ఎప్పుడు ప్రస్తావించినా... వాటిని తక్షణం ఆమోదిస్తారని.. విభజన




తర్వాత ఇబ్బందులు ఎదుర్కోన్న రాష్ట్రానికి పూర్తిగా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఏపీ ప్రజలెప్పుడూ సైన్సులో









సహకరించాలని చెప్పారని అన్నారు. క్వాంటం వ్యాలీతో పాటు రాష్ట్రంలో ఏఐ ప్రాజెక్టుల కోసం జిల్లాల్లో ఏఐ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు కేంద్ర మంత్రి తెలిపారు. ఐటీతో పాటు ఆస్ట్రో ఫిజిక్స్ లాంటి వాటిపై కూడా కేంద్రం ఆలోచన చేస్తోందని అన్నారు. భవిష్యత్ రాజధాని అమరావతి నగరంలో అత్యాధునిక ప్లానెటోరియం ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ సంస్థతో ఒప్పందం చేసుకోవటం సంతోషదాయకమని వ్యాఖ్యానించారు. ఏడాదిన్నరలోగా ఈ ప్లానెటోరియం

నిపుణులని.. గతంలో బెనారస్ యూనివర్సిటీలో సైన్సు విభాగంలో వారిదే అగ్రస్థానం అని వ్యాఖ్యానించారు. ఆచార్య నాగార్జునుడి సైన్సు సూత్రాలను టిబెట్ లో కూడా చెప్పుకుంటారని మంత్రి వ్యాఖ్యానించారు. కేంద్రం ఐటీతో పాటు ఆస్ట్రో ఫిజిక్స్ గురించి కూడా కేంద్రం ఆలోచిస్తోందని తెలిపారు. రేర్ ఎర్త్ మినరల్స్ లాంటి రంగంలో కేంద్రం కీలకమైన నిర్ణయం తీసుకుందని దీనిలో ఏపీ కూడా పనిచేయాలని కేంద్ర మంత్రి కోరారు.

# మాచర్లలో 'హెచ్ఐవి చట్టం-2017'పై అవగాహన

**మాచర్ల నవంబర్ 28 లక్ష్యం న్యూస్**

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం (డిసెంబర్ 1)ను పురస్కరించుకుని, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ యూనిట్ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలో హెచ్ఐవిపై ముందస్తు అవగాహన కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సూచనల మేరకు, స్వచ్ఛంద సేవా సంస్థ ఈ కార్యక్రమాన్ని మాచర్ల బస్టాండ్ ప్రాంగణంలో నిర్వహించింది. ప్రముఖుల చేతుల మీదుగా ప్రారంభంఅవగాహన స్టాల్‌ను టి.డి.పి. నాయకులు కంభంపాటి అనిల్ , మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె.పి. చారి , మరియు డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి ప్రారంభించారు.

**చట్టంపై వివరణ**

ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె.పి. చారి గారు మాట్లాడుతూ, 2017 హెచ్ఐవి/ఎయిడ్స్ (నివారణ మరియు నియంత్రణ) చట్టం గురించి ప్రజలకు వివరించారు. ఈ చట్టం హెచ్ఐవి సోకిన వ్యక్తుల హక్కులను,





గోప్యతను ఎలా కాపాడుతుందో తెలియజేశారు. కౌన్సెలర్ బి. శ్రీనివాసరావు డా. సురేష్ గ, మరియు ఆర్టీసీ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**విస్తృత ప్రచారం**

కార్యక్రమంలో హెచ్ఐవి వ్యాప్తి మార్గాలు, నివారణా చర్యలు, సురక్షిత జీవన విధానం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షల ప్రాధాన్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. బస్టాండ్‌కు వచ్చిన ప్రయాణికులకు ఐఈసీ ప్రచార పత్రాలను పంపిణీ చేసి, హెచ్ఐవి/ఎయిడ్స్ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు.ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీమతి కోమలి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సిబ్బంది (ఔట్రీచ్ వర్కర్ మౌలాబి, పీర్ ఎడ్యుకేటర్లు ఆశా, మస్తాని బి), మరియు కమ్యూనిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో

# మహాత్మా జ్యోత్ రావ్ పూలే 135 వ వర్ధంతి వేడుకలు



**నరసరావుపేట నవంబర్ 28 (లక్ష్యం న్యూస్)::** పల్నాడు జిల్లా నరసరావుపేట కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే కి 135 వర్ధంతి సందర్భంగా మాల మహా నాడు నరసరావుపేట నియోజకవర్గం వర్కింగ్ అధ్యక్షులు విస్తల జయరావు అధ్యక్షతన ఘన నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ పాల్గొని మాట్లాడుతూ పూలే గారి చిన్న వయసులో అంటరానితనం అస్పృశ్యత సతీసాగమనం లాంటి ఎన్నో రకాల వేధింపులు దళితుల మీద అలాగే మహిళల మీద కొనసాగుతున్నప్పుడు అతి చిన్న వయసులో వివాహం చేసుకున్న పూలే తన భార్య సావిత్రిబాయి పూలే ని చదివించి ఈ దేశ మొట్టమొదటి మహిళా ప్రధాన ఉపాధ్యాయురాలుగా చేసి తదుపరి ఎంతో మంది మహిళలకు స్కూలును స్థాపించి విద్యను అందించడంలో సఫలీకృతుడయ్యాడని పూలే ఆశయాలను ఆలోచన విధానాన్ని ప్రభుత్వాలు మరిచిపోయాయని అలాగే ప్రతి మండల కేంద్రాలలో మహాత్మ జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలేల ఇరువురి విగ్రహాలను ప్రభుత్వ ఖర్చులతో ఏర్పాటుచేసి వారికి ఘన నివాళులర్పించే దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు నివాళులర్పించిన వారిలో నరసరావుపేట మండల అధ్యక్షులు ముచ్చు బ్రహ్మం, మాలమహానాడు యూత్ అధ్యక్షులు కోపూరి సురేష్, రొంపిచర్ల మండలం యూత్ అధ్యక్షులు బుదాటి సాంసోను, పిడతల వెంకట్రావు, సాగళ్ల బాలు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కొరకు బస్టాండ్ లో స్టాల్ ఏర్పాటు

### - స్టాల్ ఏర్పాటుచేసిన హాండ్స్ అఫ్ కంపాషన్ (ఎన్జీవో)
### - ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే అరవిందు బాబు, డిఎంహెచ్ఓ రవి



**నరసరావుపేట నవంబర్ 28 (లక్ష్యం న్యూస్)::** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ యొక్క ఆదేశానుసారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం 2025 లో భాగంగా పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లో భాగమైన డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవి/ఎయిడ్స్(దిశ), హాండ్స్ అఫ్ కంపాషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నరసరావుపేట ఏపిఎస్ ఆర్టిసి బస్టాండ్ ప్రాంగణంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కొరకు స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ స్టాల్ ను నరసరావుపేట ఎం.ఎల్.ఎ అరవింద బాబు, డి.ఎం.హెచ్.ఓ రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లాను హెచ్.ఐ.వి రహిత జిల్లాగా చేయాలని, దిని కోసం కృషి చేస్తున్న హాండ్స్ అఫ్ కంపాషన్ సంస్థను అభినందించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రజలంతా మరింత భాద్యతగా ఉండాలన్నారు ప్రతి ఒక్కరూ హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. డి.ఎం.హెచ్.ఓ డా.రవి మాట్లాడుతూ జిల్లా అంతటా గత నాలుగు నెలలుగా హెచ్ఐవి పై విస్తృతముగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎల్ఇడి వ్యాన్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రచారం నిర్వహించారని తెలియజేశారు. డిఎల్ఎటిఓ మాధవిలత మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమములు జిల్లాలో నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఈ స్టాల్ ప్రజల అవగాహన కొరకు ఏర్పాటు చేయడం జరిగింది, దీనిని ప్రయాణికులు వినియోగించుకోవాలని తెలియజేశారు. హాండ్స్ అఫ్ కంపాషన్ డైరెక్టర్ ఆనంద్ బెంజమిన్ మాట్లాడుతూ హెచ్ఓసి సంస్థ గత 30 సంవత్సరాలుగా నరసరావుపేట ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సుపరిచితమే అని తెలియజేసారు. హెచ్ఐవి పై వివిధ కార్యక్రమములు జిల్లాలో నిర్వహిస్తున్నామని, ముఖ్యముగా ఎపి సాక్స్ వారి టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ లో హై రిస్క్ గ్రూప్ వ్యక్తులతో కార్యక్రమము చేస్తున్నామని తెలియజేశారు. హెచ్ఐవి/ఎయిడ్స్ కి సంబంధించిన కరపత్రాలను ప్రయాణికులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో ఇమ్యునైజేషన్ ఆఫీసర్ హనుమ కుమార్, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జానీ బాష, డిపో మేనేజర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్



అన్నపూర్ణమ్మ, స్థానిక టి.ఐ ఎన్.జి.వో హాండ్స్ అఫ్ కంపాషన్ సిబ్బంది, ఐ.సి.టి.సి, డి.ఎస్.ఆర్.సి, ఎ.ఆర్.టి, సి.ఎస్.సి 2.0 సిబ్బంది, ఎపిఎస్ ఆర్టిసి సిబ్బంది, బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికులు పాల్గొనడం జరిగింది.

# భీమడోలు పంచాయతీ పై చంద్రమౌళి ఆరోపణలు అవాస్తవం

## సర్పంచ్ సునీత మాన్సింగ్, కార్యదర్శి తనుజ వివరణ



కార్యదర్శి తనూజ



జనసేన నాయకులు సత్యకృష్ణ



సర్పంచ్ పాము సునీత దంపతులు

ఏలూరు నవంబర్ 29 (లక్ష్యం )ప్రతినిధి: ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు గ్రామపంచాయతీ సర్పంచ్,కార్యదర్శి పై కొత్తపల్లి చంద్రమౌళి చేసిన ఆరోపణలలో వాస్తవం లేదని, భీమడోలు పంచాయతీ సర్పంచ్ పాము సునీత మాన్సింగ్ , కార్యదర్శి కె. వి ఎల్ తనూజ వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటినుండి తాను గ్రామంలోని గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులను, కూటమి పార్టీల నాయకులు అందరినీ కలుపుకొని గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని సర్పంచ్ సునీత మాన్ సింగ్ తెలిపారు. గ్రామ అభివృద్ధి పై గ్రామానికి చెందిన చంద్రమౌళి అనే వ్యక్తి గ్రామ సర్పంచ్ పై, పంచాయతీ కార్యదర్శి తనూజా పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. గ్రామ పంచాయతీలో రూ.2 కోట్లు అవినీతి జరిగిందని, జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారికి, తప్పుడు ఫిర్యాదులు చేసి గ్రామ పంచాయతీ, పాలకవర్గంపైన, పంచాయతీ కార్యదర్శి పైన అసత్య ప్రచారం చేస్తున్నారని, గ్రామంలో జరుగుచున్న అభివృద్ధి కార్యక్రమాల పనితీరును, మండల స్థాయిలో ఎంపీడీవో, డివిజన్ స్థాయిలో డి ఎల్ పి ఓ , జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా ఉన్నతాధికారి కలెక్టర్ గ్రామాన్ని సందర్శించి గ్రామంలో జరుగుచున్న అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తపరిచారు అన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు , ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులు గ్రామ సర్పంచ్ తీసుకురావడం జరుగుతోందని, ఆ నిధులతో గ్రామంలో సిసి రోడ్లు, సంపద కేంద్రాలు, గ్రావెల్ రోడ్లు, వారపు సంత మార్కెట్, అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కొళాయిలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యత ఇచ్చి గ్రామాన్ని ఆరోగ్యకర వాతావరణంలో ఉంచుతున్నామన్నారు. గ్రామ పంచాయతీలు నిధులు దుర్వినియోగం జరిగాయని వచ్చిన ఆరోపణలపై అధికారులు విచారణ చేశారని, ఆ వివరాలు విచారణ అధికారులు వెల్లడించకుండానే, ఎటువంటి ఆధారాలు లేకుండా సోషల్ మీడియాలో ఇటువంటి దుష్ప్రచారం చేయడం చాలా బాధాకరమన్నారు.ఇటీవల గ్రామంలో జరిగిన జాతర నిర్వహణలో లక్షలాది మంది భక్తులు గ్రామానికి విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందారని, జాతర ఉత్సవాలకు జిల్లాతో పాటు ఇతర జిల్లాలల నుండి వచ్చిన భక్తులకు ఇటువంటి అసౌకర్యం కలుగకుండా, వారికి సేవలందించడానికి మండలంలోని ఇతర ప్రాంతాల నుండి సిబ్బందిని వినియోగించి సేవలందించడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులలో ఖర్చులు,వగైరా సహజంగా ఉంటాయని,వీటి విషయమై ఒకరంటే ఒకరికి గిట్టక మరియు నోటికి ఎంత వస్తే అంత మాట్లాడి సోషల్ మీడియా గ్రూపుల్లో షేర్ చేసి నిజా నిజాలు తెలియకుండా అసత్యాలు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం అని, ఇలాంటి ఆరోపణలు బారిన పడిన సదరు వ్యక్తులు ఏదైనా ఆఘాయిత్యం చేసుకుంటే. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని మీడియా సమావేశంలో భీమడోలు పంచాయతీ కార్యదర్శి కాకి వెంకటలక్ష్మి తనుజ ప్రశ్నించారు. ఇటీవల సోషల్ మీడియా గ్రూపులు విచ్చలవిడిగా రెచ్చిపోతున్నాయని, వీటిని నియంత్రించాల్సిన అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.పంచాయతీ పరిధిలోని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా,ఓహెచ్ ఆర్ ల రిపేర్లు, తాగునీటి సరఫరా వాల్వులు, పైప్ లైన్ రిపేర్ పనులు, డ్రైనేజీలలో సిల్ట్ తొలగింగించడం,జెసిబి తో కచ్చా డ్రెయిన్ త్రవ్వించడం, ప్రకృతి వైపరీత్యాలు తుఫాన్, అధిక వర్షాలు వచ్చినప్పుడు, విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడినప్పుడు ప్రజలకు ఇబ్బందులు లేకుండా, ఇన్వర్టర్లు, జెనరేటర్లు,ఏర్పాటు చేసి ఉన్నతాధికారులు,కూటమి పార్టీల నేతల ఆదేశాల మేరకు ప్రజలకు అసౌకర్యం కలగ తక్షణ చర్యలు చేపట్టి తక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గ్రామంలో అంతా డెంగ్యు, మలేరియా లాంటి విష జ్వరాలు ప్రబల కొండ సచివాలయం ఆరోగ్యశాఖ సిబ్బందిని అప్రమత్తం చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామం లోని తాగునీటిని గ్రామ ప్రజలే కాకుండా, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా తీసుకెళ్తూ ఉంటారన్నారు.గ్రామంలో దోమల నివారణకు ఫాగింగ్, ఇతర రసాయనాలు, డ్రైనేజీలలో తీసిన సిల్ట్ పై ముగ్గు జల్లడం వంటి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. జనసేన నాయకులు సత్య కృష్ణ మాట్లాడుతూ :భీమడోలు సెక్రెటరీ తనుజా వచ్చిన సంవత్సర కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, తర్వాత గ్రామంలో 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే జాతరలో ఎటువంటి అసౌకర్యం లేకుండా గ్రామంలో రోడ్లు,వారపు సంత మార్కెట్ అభివృద్ధి కార్యక్రమాలు. అలాగే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేశారని తెలిపారు. గ్రామంలోని ఒక వ్యక్తి ,సర్పంచ్, సెక్రటరీలపై కోటి రూపాయలు అవినీతి జరిగిందని ఆరోపణలు అవాస్తవాలని ఖండించారు.

# అట్టడుగు,బలహీనవర్గాల మరియు మహిళల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే





**- నరసరావుపేటలో వైసీపీ ప్రభుత్వ హయాంలో కేటాయించిన బీసీ భవన్ స్థలాన్ని రద్దు చేసిన కూటమి ప్రభుత్వం ఆ స్థలాన్ని తిరిగి ఇచ్చి తక్షణమే బీసీ భవన్ నిర్మాణం చేపట్టాలి**
**- కూటమి ప్రభుత్వం బీసీ వర్గాలకు అన్యాయం చేసింది**
**- రాబోయే వైసిపి ప్రభుత్వంలో బీసీలకు న్యాయం చేస్తాం బిసి వర్గాల ప్రజలు ఆలోచన చేయండి**
**- గత ప్రభుత్వములో 45 సంవత్సరాలు నిండిన బీసీ మహిళలకు 15000 చొప్పున అందించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలి**

**నరసరావుపేట నవంబర్ 28 (లక్ష్యం న్యూస్)::** మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్థానిక గుంటూరు రోడ్ లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వందలాదిమంది కార్యకర్తల్లో కలిసి స్థానిక పల్నాడు రోడ్డులోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు,బలహీన వర్గాల ప్రజలను చైతన్య పరిచి వారి అభివృద్ధికి దోహదపడి మహాత్మ అనే బిరుదుతో కొనియాడబడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే ని,సమాజంలోని మహిళలను ఉద్ధరించాలనే ఉద్దేశంతో తన సతీమణి సావిత్రిబాయి పూలే ని అధ్యాపకురాలిగా చేర్చి మహిళలలో చైతన్యం తెచ్చి వారికి విద్యాభ్యాసం నేర్పించి వారిని అభివృద్ధి పథం వైపు నడిపించిన ఘనత వారికే దక్కుతుంది. గత ప్రభుత్వంలో 27 మంత్రి పదవుల్లో 11 స్థానాలు బిసి లకు, 17 ఎం ఎల్ సి స్థానాల్లో 11బిసి లకు 8 రాజ్యసభ స్థానాల్లో 4 బిసి లకు కేటాయించిన ఘనత జగన్మోహనరెడ్డి కే దక్కుతుందని, 50% పదవులను బీసీలకు కేటాయించి వారికి సముచిత స్థానాన్ని కేటాయించి అన్ని కార్పొరేషన్ పదవులు, చైర్మన్ పదవుల్లో మరియు అన్ని రంగాల్లో బీసీలకు 50 శాతం కేటాయింపులు చేసినది దేశంలో ఒక్క వైయస్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే. నరసరావుపేటలో బీసీ భవన్ కొరకు గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 15 సెంట్లు స్థలం కలెక్టరేట్ వద్ద కేటాయించడం జరిగింది. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ స్థలాన్ని క్యాన్సిల్ చేసి అంగన్వాడి సెంటర్ మరియు ఇతర భవనాలకు మళ్ళించడం జరిగింది. బీసీ భవన్ కొరకు రాజీవ్ స్వగృహ వద్ద స్థలం కేటాయింపు కొరకు స్థానిక ఎమ్మెల్యే అభ్యర్ధన పంపిస్తే ప్రభుత్వం దీన్ని నిరాకరించడం జరిగింది.ఇక్కడ స్థానిక ఎమ్మెల్యే బీసీ వర్గానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ బీసీ భవన్ కొరకు స్థలం కేటాయించలేకపోవటం దురదృష్టకరమని, తక్షణమే బీసీ భవన్ కొరకు స్థలం కేటాయించి నిర్మాణం చేపట్టాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.మీరు ఇప్పుడు బీసీ భవన్ నిర్మించని పక్షంలో రేపు వచ్చేది జగనన్న ప్రభుత్వమే అని సావిత్రిబాయి పూలే పేరు మీద రాబోయే రోజుల్లో బీసీ భవన్ ను నిర్మిస్తామని ,కచ్చితంగా రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని,బిసి వర్గాలకు మంచి రోజులు వస్తాయని,గత వైసిపి హయాంలో 40 సంవత్సరాలు దాటిన బీసీ మహిళలకు 15000 చొప్పున ఇవ్వడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం బీసీలకు మొండి చేయి చూపిందని,బిసి వర్గాల వారు ఆలోచన చేయాలని జగన్మోహన్ రెడ్డి ని తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించుకొని, బీసీల అభివృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ ఎస్ ఈ సత్యానందం ను సత్కరించిన కలెక్టర్



**మచిలీపట్నం, నవంబర్ 28 లక్ష్యం న్యూస్**
పదోన్నతి పై బదిలీపై వెళ్తున్న కృష్ణాజిల్లా ఎలక్ట్రికల్ %ూ.జు% సత్యానందం ను కలెక్టరేట్ లోని మీకోసం సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ శ్రీ డీ.కే బాలాజీ జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ రావు , మరియు వివిధ శాఖల అధికారులు సన్మానించారు

# జిపిఎస్ లేని లారీలకు ధాన్య రవాణాకు అవకాశం కల్పించాలి.

## కౌలు రైతు సంఘం డిమాండ్

మొవ్వ, నవంబర్ 28 లక్ష్యం న్యూస్
గత వారం రోజుల నుంచి మండల లో యంత్రాలతో వరి ధాన్యం నూర్పుళ్ళు జరుగుతున్నాయి. ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ వలన వరి పంటకి మానుగాయి సోకి పంట దిగుబడి తగ్గింది మరోపక్క నూర్చిన ధాన్యం రంగు మారిందని మిల్లర్లు రైతులు వద్ద కొనుగోలు నిలుపుదల చేసినారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా గ్రామంలో యంత్రాల ద్వారా నూర్పుళ్ళు జరిగిన ప్రతి గింజ ను యుద్ధ ప్రతిపాదికన కొనుగోలు చేసి రైతుల ఆదుకోవాలని కృష్ణా జిల్లా కౌలు రైతు సంఘం సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు డిమాండ్ చేశారు. మండలంలో అయ్యంకి, కారకంపాడు, చినముత్తేవి, అవిరిపూడి గ్రామాలలో పర్యటించి నూర్చి పరదాలపై ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించినారు. చిన ముత్తేవి గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ దిత్వా తుఫాను పరిస్థితి నేపథ్యంలో నూర్చిన పతి గింజను రైతుల వద్ద సేకరించి ఆయా మిల్లర్లు తరలించాలని రైతులు నష్టపోకుండా కాపాడాలని, అన్ని గ్రామాలకు కావలసిన గోనె సంచులు, లారీలు పరదాలు, సప్లై చేయాలని, జిపిఎస్ లేని లారీలకు కూడా తుఫాన్ నేపథ్యంలో అనుమతి ఇచ్చి రోడ్లపై ధాన్యం నిల్వ లేకుండా రైస్ మిల్లులకు తరలించాలని ప్రభుత్వాన్ని కోరినారు. వాస్తవంగా రంగు మారిన ధాన్యం బియ్యపు గింజ ఏమాత్రం నష్టపోలేదు వడ్ల గింజపై మానుగాయ కలర్ మాత్రమే అతుక్కుని రంగు మారినట్టుగా కనిపిస్తుంది. ఈ వాస్తవాన్ని ప్రభుత్వ అధికారులు, రైస్ మిల్లర్లు పరిశీలించి రంగు మారిన ధాన్యాన్నికి నిబంధనలు తరలించి కొనుగోలు చేయాలని





డిమాండ్ చేశారు. నారాయణరావు తో పాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# హెూం గార్డ్ సెల్ఫీ వీడియో కలకలం

**మచిలీపట్నం నవంబర్ 28 లక్ష్యం న్యూస్**
దళితుడినైన తాను స్వేచ్ఛగా విధులు నిర్వర్తించలేకపోతున్నానని మోపిదేవి %ూూ%లో హెూంగార్డ్ విధులు నిర్వర్తిస్తున్న నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో తాను ఎదుర్కొంటున్న కుల వివక్షను వివరిస్తూ ఆయన విడుదల చేసిన సెల్ఫీ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దళితుడినని తనను స్వేచ్ఛగా విధులు చేసుకోనివ్వడం లేదని, తనకు చావే శరణ్యంగా మారిందన్నారు. %మీూ% బుద్ధప్రసాద్పై కూడా పలు ఆరోపణలు చేశాడు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
శనివారం ,29-11-2025

# 135 వర్ధంతి సందర్భంగా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బీసీ సంక్షేమ సంఘం






**- పల్నాడు జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి మరియు బీసీ కార్యాలయంలో చిత్రపటానికి,పూలమాలలు వేసి నివాళులు అర్పించారు**

నరసరావుపేట నవంబర్ 28 (లక్ష్యం న్యూస్)::
బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పల్నాడురోడ్డులో గల పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను మాట్లాడుతూ భారతదేశపు తొలి సామాజిక ఉద్యమకారులుగా పూలే మరియు సావిత్రిబాయి పూలే సేవలు కొనియాడినారు, వారు మహిళలు విద్య ద్వారా దేశ అభివృద్ధికి తోడ్పాటు ఉంటుందని ఆ రోజుల్లో అనేక బాల బాలికల పాఠశాలలు ఏర్పాటు చేసి సామాజిక వివక్షంతను ఎదుర్కొని నిమ్న జాతుల పట్ల సేవలు అందించారని, పూలే అనేక రచనలు చేసినారు వాటిలో గులాం గిరి అనే కావ్యం ఎంతో ప్రసిద్ధికెక్కినదని కొనియాడినారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ తూచా తప్పకుండా అమలు చేయాలని, రానున్న స్థానిక ఎన్నికలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, 2029 సార్వత్రిక ఎన్నికలలో నరసరావుపేట అసెంబ్లీ స్థానాన్ని బిసి అసెంబ్లీ రిజర్వుడ్ స్థానంగా ప్రకటించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ప్రకటించిన, బిసి కుల కార్పోరేషన్లకు నిధులు కేటాయించాలని, ప్రతి నియోజకవర్గంలో బీసీ భవన్ నిర్మించాలని, నరసరావుపేటలో బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు గారు బీసీ కులాల కోసం పాటుపడాలని కోరినారు. పల్నాడు జిల్లా అధ్యక్షులు యామా మురళి మాట్లాడుతూ తొలితరం సామాజిక ఉద్యమకారులు మహాత్మ జ్యోతిరావు పూలే గారు బ్రతికినన్ని రోజులు సామాజిక చైతన్యం సామాజిక వివక్షతకు గురైనటువంటి అణగారిన వర్గాల కోసం పాటుపడినటువంటి మహోన్నతమైన వ్యక్తి అప్పటినుంచి ఇప్పటివరకు ఆ సామాజిక అసమానతలు తొలగిపోలేదు అంటే ప్రభుత్వాలు కానివ్వండి ఆధిపత్య వర్గాలు కానివ్వండి ఇంకా బీసీలను అనగదొక్కుతున్నటువంటి పరిస్థితి ఇటువంటి పరిస్థితుల నుంచి బయట పడాలి అంటే ప్రతి ఒక్క బీసీ సోదరుడు ఉద్యమ నిప్పు కనికగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముఖ్యంగా యువత మహాత్మ జ్యోతిరావు పూలే గారిని ఆదర్శంగా తీసుకొని పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను, జిల్లా అధ్యక్షులు యామా మురళి, నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ రాంప్రసాద్, పట్టణ అధ్యక్షులు కొల్లిపర బాలాజీ, నరసరావుపేట మండల అధ్యక్షులు నాగారపు గురు ఆంజనేయులు, రొంపిచర్ల మండల అధ్యక్షులు గాలి సాంబశివరావు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సరికొండ తిమ్మరాజు, యువజన అధ్యక్షులు సుతారం విశ్వేశ్వరరావు, మహిళా సంఘం నాయకురాలు కదం నాగజ్యోతి, మొగలిపువ్వ నాగలక్ష్మి, యువజన నాయకులు దమ్మాటి మల్లికార్జున, ఫణిదం బోసు, కనిగిరి బాలమురళి కృష్ణ, ఆఫీస్ ఇంచార్జ్ బత్తుల రాజశేఖర్, వడియరాజుల సంఘం పట్టణ అధ్యక్షులు వేముల పాండు, టిడిపి బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు మడక ప్రసాద్, కృష్ణ బలిజ సంఘం నాయకులు అన్నం మస్తాన్వలి, గౌడ సంఘ నాయకులు యరగాని నరసింహారావు, రామకృష్ణ, రజక సంఘం నాయకులు విభరాంపట్టపు శ్రీరాములు, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు బిళ్ళ కంటి శ్రీనివాసరావు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి బాధితుల పట్ల వివక్ష తగదు - చైర్మన్ మించాల







**చీరాల జనవరి 28 (లక్ష్యం న్యూస్)**
హెచ్ఐవి లేదా ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష చూపరాదని హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన 2017 చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చీరాల మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం స్థానిక మహిళా మండలి లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ ఎయిడ్స్ డే (డిసెంబర్ 1) పురస్కరించుకొని ముందస్తు అవగాహన సదస్సును నిర్వహించారు. దిషా, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఐటీ ఐటి ఆశ రేఖ మహిళా మండలి ఆధ్వర్యంలో హెల్ప్ పిడి బివి సాగర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో చీరాల రూరల్ సీఐ పి శేషగిరిరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ హెచ్ఐవి బాధితులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్న విషయాన్ని విస్మరించకూడదు అన్నారు. పిడి సాగర్ మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన బాలలు వివక్షకు లోనై నిరాదరణ గురవుతున్నారని అటువంటి వారిని తమ సంస్థ అక్కున చేర్చుకొని అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. అలానే హెచ్ఐవి బాధిత స్త్రీలకు సమాజంలోని అందరి స్త్రీల లాగే సర్వహక్కులు కలిగి ఉంటారన్న విషయాన్ని వారు గుర్తుంచుకొని ధైర్యంగా జీవించాలన్నారు. అలానే 2017 చట్టంతో పాటుగా టోల్ ఫ్రీ నెంబర్ 10 97 పై కూడా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల మహిళా మండలి ప్రోగ్రాం మేనేజర్ కే వెంకట్రావు ఏఎన్ఎం సీయోను కుమారి, ఔట్రిచ్ వర్కర్లు, చీరాల మునిసిపల్ పరిధిలోని మహిళా పోలీసులు, చీరాల మహిళా మండలి సిబ్బంది, పాల్గొన్నారు.

# డిసెంబర్ 23, 24వ తేదీల్లో విశాఖలో పీసా మహోత్సవ్

**- వేదికల గుర్తింపు, ప్రాథమిక అంశాలపై చర్చించిన కేంద్ర, రాష్ట్ర అధికారుల బృందం**
**- పంచాయతీ రాజ్ జాయింట్ సెక్రటరీ ముక్తా శేఖర్, ఏపీ కమిషనర్ కృష్ణతేజ హాజరు**





**విశాఖపట్టణం,లక్ష్యం ప్రతినిధి నవంబర్ 28 :**
పీసా(PESA - The Panchayats Extension to Scheduled Areas), 1996 చట్టం వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ ఏడాది డిసెంబర్ 23, 24వ తేదీల్లో విశాఖపట్టణం వేదికగా పీసా మహోత్సవ్ వేడుకను నిర్వహించనున్నట్లు కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ముక్తా శేఖర్, ఏపీ పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ వెల్లడించారు. వారి నేతృత్వంలోని కేంద్ర, రాష్ట్ర అధికారుల బృందం శుక్రవారం ఉదయం స్థానిక గ్రాండ్ బే హోటల్లో ప్రాథమికంగా భేటీ అయ్యింది. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జడ్పీ సీఈవో, డీపీవో, క్రీడా అధికారి, సమాచార పౌర సంబంధాల శాఖ, పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులు హాజరు కాగా ముక్తాశేఖర్, కృష్ణతేజలు పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**పోర్టు స్టేడియంలో ప్రధాన కార్యక్రమాలు, 23న బీచ్ రోడ్లో 10కె మారథాన్**

పీసా మహోత్సవ్ రెండు రోజుల పాటు జరగనుందని, సుమారు 10 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు, కళాకారులు విచ్చేస్తున్నారని తెలిపారు. ఖేలో ఇండియా ఆధ్వర్యంలో పది మహిళా, పది పురుష జట్లు కబడ్డీ పోటీల్లో భాగస్వామ్యమవుతాయని, ఇతర క్రీడా పోటీలు కూడా ఉంటాయని చెప్పారు. పోర్టు స్టేడియంను వేదికగా నిర్ణయించామని, అక్కడ అన్ని రకాలుగా అనుకూల పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇండోర్, ఔట్ డోర్ స్టేడియాల్లో కార్యక్రమాలు కొనసాగుతాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, అధికార ప్రముఖులు హాజరవుతారని వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి 23న గానీ, 24న గానీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతారని కృష్ణతేజ ఈ సందర్భంగా తెలిపారు. మహోత్సవ్ లో భాగంగా 23వ తేదీ ఉదయం 6.00 గంటలకు ఆర్కే బీచ్ నుంచి పది కిలో మీటర్ల మేర మారథాన్ నిర్వహించనున్నామని పేర్కొన్నారు. 22వ తేదీ నుంచే క్రీడా పోటీలు ప్రారంభమై కొనసాగుతాయని, 24వ తేదీ ఉదయం నుంచి గ్రామ స్వరాజ్య పేరుతో వర్క్ షాప్ లు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయని వివరించారు. అదే రోజు ఈ.బుక్ లాంఛింగ్ కూడా ఉంటుందని చెప్పారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ముక్తాశేఖర్, కృష్ణతేజలు సూచించారు. బ్రాండింగ్ కు సంబంధించిన చర్యలు తీసుకోవాలన్నారు. మారథాన్ లో పాల్గొనే వారికి ఇచ్చేలా టీ.షర్టులు రూపొందించాలని, విస్తృత ప్రచారం కల్పిస్తూ ఎక్కడికక్కడ హోర్డింగులు, ఎలక్ట్రానిక్ బోర్డులు పెట్టాలని ఈవెంట్ ఆర్గనేజర్లకు, సంబంధిత అధికారులకు సూచించారు.

# బయో సి ఎన్ జి , బయోమైనింగ్ ప్లాంట్ల నిర్వహణ సంతృప్తికరం









**- ఫిబ్రవరి ఆఖరుకు బయోమైనింగ్ కార్యాచరణను పూర్తి చేయండి**
**- కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ, స్వచ్ఛ భారత్ మిషన్ జాయింట్ సెక్రటరీ రూపా మిశ్రా**

**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి నవంబర్ 27:**
మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ లో గల బయో సి ఎన్ జి (బయో గ్యాస్), బయో మైనింగ్ ప్లాంట్ల నిర్వహణ సంతృప్తినిచ్చిందని, బయో మైనింగ్ ఫిబ్రవరి నెల ఆఖరకు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖా, స్వచ్ఛభారత్ మిషన్ జాయింట్ సెక్రటరీ రూపా మిశ్రా అధికారులకు సూచించారు. గురువారం ఆమె మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కాపులుప్పాడ లో గల డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న బయో గ్యాస్ , బయో మైనింగ్ ప్లాంట్లను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ మాట్లాడుతూ కాపులుప్పాడలోని బయో గ్యాస్ ప్లాంట్ ఎప్పుడు మొదలైందని, రోజులో ఎన్ని టన్నులు గ్యాస్ ఉత్పత్తి జరుగుతుందని, గ్యాస్ రేటు ఏ విధంగా ఉందని, బయో గ్యాస్ ప్లాంట్ కు వ్యర్థాలను ఏ విధంగా సేకరిస్తున్నారని ఆరా తీశారు. బయో గ్యాస్ ప్లాంట్ నిర్వహిస్తున్న వైజాగ్ బయో ఎనర్జీ ఫ్యూయల్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో కేవస్ రాజు మాట్లాడుతూ రోజుకు 30 టన్నుల వెజిటబుల్ , ఫుడ్ వేస్ట్ ప్లాంట్ కు వస్తుందని , వాటి ద్వారా సుమారు 1000 కేజీలు బయో సి ఎన్ జి ( కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ ) ఉత్పత్తి జరుగుతుందని, 30 వేల లీటర్లు లిక్విడ్ ఫెర్మెంటెడ్ ఆర్గానిక్ మెన్యూర్ ఉత్పత్తి జరుగుతుందని, అది రైతులకు , నగరంలో జీవీఎంసీ అభివృద్ధి చేస్తున్న గార్డెన్ లకు సరఫరా చేయడం జరుగుతుందని ,అలాగే రోజుకు నాలుగు టన్నుల వరకు సాలిడ్ మెన్యూర్ ఉత్పత్తి అవుతుందని అది కూడా రైతుల ఆర్గానిక్ ఫార్మింగ్ కొరకు రైతులకు సరఫరా చేయడం జరుగుతుందని , అదనంగా ట్రైల్ బేసిస్ లో ఫాస్ఫరస్ రిచ్ ఆర్గానిక్ మెన్యూర్ (పి.అర్.ఓ.ఎం) మార్కెట్లో విడుదల చేయుట కొరకు డెవలప్ చేయబడుతుందని జాయింట్ సెక్రటరీకు , కమిషనర్ కు వివరించగా..., జాయింట్ సెక్రెటరీ బయోగ్యాస్ ప్లాంటు లో కలియతిరిగి జరుగుతున్న వేస్ట్ ప్రాసెస్ ను , అక్కడ ఉత్పత్తి అయిన పలు ఆర్గానిక్ మెన్యూర్ లను, లిక్విడ్ ఫెర్మెంటెడ్ ఆర్గానిక్ మెన్యూర్ ను పరిశీలించి ప్లాంట్ నిర్వహణను మరింత మెరుగుపరిచేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కు సూచించారు. అనంతరం జాయింట్ సెక్రెటరీ బయోమైనింగ్ ప్లాంట్ ను సందర్శించి ,బయో మైనింగ్ ఇప్పటివరకు ఎన్ని లక్షల టన్నులు చేశారని అడిగి తెలుసుకుని, మొత్తం 14 లక్షల టన్నుల వ్యర్థాలలో ఆఖరు దశలో మూడు లక్షల టన్నులు నిర్వహిస్తే పూర్తవుతుందని అధికారులు తెలపగా బయో మైనింగ్ ఇంకా మెరుగైన విధంగా నిర్వహించాలన్న దానిపై ఆలోచించాలని, బయో మైనింగ్ నిర్వహణ సంతృప్తినిచ్చిందని ,బయోమైనింగ్ నిర్వహణ 2026 ఫిబ్రవరి నెల ఆఖరకు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని , జీవీఎంసీ కమిషనర్ కు జాయింట్ సెక్రటరీ సూచిస్తూ... బయోగ్యాస్ ,బయోమైనింగ్ ప్లాంట్లు నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నాయని ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ గోవిందరావు, సహాయక వైద్యాధికారి డాక్టర్ ఎల్ .రవి కుమార్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ పి ఎస్ ఆర్ మూర్తి, శానిటరీ సూపర్వైజర్ రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 21 వినతులు

## జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు:: ఎ.ప్రభాకారరావు



**విశాఖపట్నం,లక్ష్యం ప్రతినిధి నవంబరు 28:::**
మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ లో 21 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీ.జీ.అర్. ఎస్ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 21 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 01, 3వ జోన్ కు 07, 4వ జోన్ కు 02, 5వ జోన్ కు 04, 6వ జోన్ కు 04, 8వ జోన్ కు 03 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

# బహుజన విముక్తి ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే గారికి ఘన నివాళులు అర్పించిన టీడీపీ నేతలు



అవనిగడ్డ: నవంబర్ 28 లక్ష్యం న్యూస్ : ఆధునిక భారతదేశంలో సామాజిక విప్లవ పితామహుడిగా, కుల నిర్మూలన ఉద్యమాలకు బీజం నాటిన బహుజన విముక్తి ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే గారి 135వ వర్ధంతి సందర్భంగా, అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ బడుగు, బలహీన, పీడిత వర్గాలను 'బహుజనులుగా' సంఘటితం చేసి, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన పూలే గారి ఆశయాలను స్మరించుకున్నారు. ఆయన చేసిన సేవలు, ముఖ్యంగా అంటరానితనం, కులవివక్షత నిర్మూలనకు చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. 1890 నవంబర్ 28న తుదిశ్వాస విడిచిన ఈ సామాజికోద్యమ చైతన్య జ్వాల ఆదర్శాలు, నేటికీ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు,పర్చూరి దుర్గాప్రసాద్,బండే కనకదుర్గ, విశ్వనాథపల్లి పాప, మోర్ల జయలక్ష్మి, సీతామహాలక్ష్మి, బండే రాఘవ, ఘంటసాల రాజామోహన్రావు, మండలి రామ్మోహన్రావు, అడపా శ్రీను, ముళ్ళపూడి శ్రీనివాసరావు, కొండవీటి గోవిందు, మైల హరిబాబు, నాగిడి రాంబాబు, మెగావత్తు గోపి, చెన్ను బాబురావు, తాడేపల్లి రంగనాథ్, కొల్లూరి ఇమ్మానియేలు , చెన్నగిరి అయ్యప్ప, కొల్లూరి వాసు, కమ్మిలి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు

# స్త్రీ విద్యకు ఆద్యుడు పూలే

## - కెయూ ఉపకులపతి ఆచార్య కె రాంజీ



**మచిలీపట్నం నవంబర్ 28 లక్ష్యం న్యూస్**

అఖండ భారతదేశంలో స్త్రీ విద్యకు ఆద్యుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భముగా శుక్రవారం విశ్వవిద్యాలయం లో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ఉపకులపతి రాంజీ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రావడానికి వంద సంవత్సరాల ముందే మహిళలకు విద్య అవశ్యకతను గుర్తించి వారి కోసం పాఠశాలలు, వసతి గృహాలు కట్టించిన నిజమైన సామాజిక ఉద్యమకారుడు జ్యోతిరావు పూలే అన్నారు. అందుకే డా. బిఆర్ అంబేద్కర్ తన గురువు పూలే అని ప్రకటించుకున్నారన్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ బిల్లు తీసుకురావడానికి స్ఫూర్తి పూలే, అంబేద్కర్ లని ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష తదితరులు ప్రసంగించారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, సహాయ ఆచార్యులు దుర్గా ప్రసాద్, శాంతి కృపా, కవిత, రామాంజనేయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై అభివృద్ధి పనులు పరిశీలించిన పార్లమెంట్ సభ్యులు కేశినేని. చిన్ని



**ఇంద్రకీలాద్రి, 28 నవంబర్ ( లక్ష్యం న్యూస్ )**

విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని ) ఈరోజు ఉదయం శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం అభివృద్ధి పనుల పరిశీలనను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ బొర్రా రాధాకృష్ణ(గాంధీ), కార్యనిర్వాహణాధికారి వి. కె. శీనానాయక్, ధర్మకర్తల మండలి సభ్యులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**ఎంపీ మాట్లాడుతూ...**

రాబోయే కృష్ణా పుష్కరాలు సమయానికి పూర్తి స్థాయిలో అమ్మవారి ఆలయం అభివృద్ధి చేసి, భక్తులకు విస్తృత సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని, స్థానిక శాసన సభ్యులు సుజనా చౌదరి సహకారంతో, ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యుల, ఆలయ అధికారులతో సమైక్యంగా ముందుకు సాగి, ఆలయ అభివృద్ధి ప్రభుత్వ ఆలోచన అనుగుణంగా నడుస్తామని అన్నారు. పార్కింగ్, భక్తులు వేచి ఉండే ప్రదేశాలు, ఇతర వసతులు ఏర్పాటుకు అన్ని విధాలా ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ బొర్రా రాధాకృష్ణ ( గాంధీ ) మాట్లాడుతూ... ఎంపీ, ఎమ్మెల్యే సహకారంతో మరింతగా భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని, సమస్యలు అధ్యయనం చేసి త్వరితగతిన పరిష్కారంకొరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో శీనానాయక్, మాజీ ఎమ్మెల్సీ శ్రీ బుద్దా వెంకన్న, ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ బడేటి ధర్మారావు, ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ వెలగపూడి శంకర బాబు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కబడ్డీ రన్నర్స్ కు ఎస్టియు అభినందనలు



**కడప జిల్లా కలసపాడు మండలం 28 లక్ష్యం న్యూస్**

జాతీయస్థాయి కబడ్డీ పోటీలలో పెండ్లిమర్రి కేజీబీవీ విద్యార్థినులు రన్నర్స్ గా నిలవడం అభినందనీయమని ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, జిల్లా ఆర్థికకార్యదర్శి యు.సుబ్రమణ్యం లు పేర్కొన్నారు. ఇటీవల జాతీయ స్థాయి కబడ్డీ అండర్-19 పోటీల యందు పాల్గొన్న కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలు రన్నర్స్ గా నిలిచిన సందర్భంగా ఎస్టీయూ కలసపాడు మండల శాఖ ఆధ్వర్యంలో కేజీబీవీ పాఠశాలకు వెళ్లి వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎస్.వాణి, విద్యార్థినులు హేమశ్రీ,కల్యాణి, షఫియా,మంజుల,శృతి, మహేశ్వరి,సుమాంజలి,నిహారిక, కీర్తి,శిరీష,అమరావతి,కీర్తన లను శాలువా మరియు బహుమతులతో అభినందించారు. ఈసందర్భంగా రమణారెడ్డి,సుబ్రమణ్యం మాట్లాడుతూ అన్ని రంగాలలో బాలురతోపాటు బాలికలు రాణించినప్పుడే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. క్రీడలలో,చదువులో,సమాజంలో బాలికలు ముందుండాలని కోరారు. ఈ సందర్భంగా జాతీయస్థాయిలోనూ కలసపాడు మండలానికి కేజీబీవీలకు ఒక మంచి గుర్తింపు తెచ్చిన వ్యాయామ ఉపాధ్యాయురాలు, విద్యార్థినిలు అభినందనీయులన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన విద్యార్థినులు కూడా చదువులోనూ, క్రీడలలోనూ రాణించాలన్నారు. కేజీబీవీలలో చదివే అనాథ,పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను విద్యాపరంగానూ, క్రీడలలోనూ తీర్చిదిద్దుతున్న స్పెషలాఫీసర్ మరియు ఉపాధ్యాయినులు అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. పిఈటికి 5వేల రూపాయలు,విద్యార్థినులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు మండల శాఖ అధ్యక్ష,ప్రధాన,ఆర్థిక కార్యదర్శులు ఎస్.వి. సత్యనారాయణ, ఎం.బాలరాజు నాయక్,పి.గురు ప్రసాద్,జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు సి.వెంకటరెడ్డి,జిల్లా కమిటీసభ్యులు మూల రామకృష్ణారెడ్డి, జి.రమణారెడ్డి, జిల్లా కౌన్సిలర్ విజయ భాస్కర్ రెడ్డి,శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంపద పెంచాలన్న ఆలోచనలో భాగమే.. 'రైతన్నా మీకోసం'. ప్రత్తిపాటి

**-గ్రామ స్థాయిలో మూడుపార్టీల శ్రేణులు ఐక్యంగా ఉంటేనే ప్రజలకు మేలు.. వారికి న్యాయం జరుగుతాయి.**

**-అభివృద్ధి పనులు చేసేవారికి కాస్త ఆలస్యమైనా బిల్లులు అందించే బాధ్యత నాది.**

**-నాదెండ్ల మండలం సాతులూరు, చందవరం గ్రామాల్లో రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి.**



నాదెండ్ల నవంబర్ 28 లక్ష్యం న్యూస్

వ్యవసాయాన్ని పండుగగా మార్చి, రైతులకు మేలు చేకూర్చాలన్న గొప్ప సంకల్పంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నూతన సాగు విధానాలను ప్రవేశపెట్టి, వాటిపై వారం రోజులు రాష్ట్రవ్యాప్తంగా రైతాంగానికి అవగాహన కల్పించే కార్యక్రమం తలపెట్టారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం నాదెండ్ల మండలం సాతులూరు, చందవరం గ్రామాలలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి.. రైతుల్ని కలిసి వారితో మాట్లాడారు. పత్తి కొనుగోళ్లలో ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని రైతులు ప్రత్తిపాటికి తెలియచేయగా, సమస్య త్వరలోనే పరిష్కారమవుతుందన్నారు. రైతుల్ని కలిసి మాట్లాడిన అనంతరం.. గ్రామస్తుల్ని ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు. రాష్ట్ర రైతాంగం పరిస్థితి ఈ ఏడాది బాగోలేదన్న ప్రత్తిపాటి.. తుపాన్ల వల్ల అన్నిపంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా దెబ్బతిన్నారన్నారు. నష్టపోయిన రైతులకు న్యాయంచేసి, రాబోయే రోజుల్లో వారి సంపద పెంచాలన్న గొప్ప ఆలోచనతోనే ముఖ్యమంత్రి రైతన్నా మీకోసం కార్యక్రమం చేపట్టారని ప్రత్తిపాటి చెప్పారు.

**చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి జరిగితే మూడు పార్టీలకు న్యాయం**

పార్టీలు, కులమతాలకు అతీతంగా గ్రామాలు ఐక్యంగా ఉంటే ముఖ్యమంత్రి సాధించాలనుకుంటున్న రాష్ట్రాభివృద్ధి తక్కువ సమయంలోనే సాధ్యమవుతుందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. గ్రామనాయకుల మధ్య అభిప్రాయబేధాలు ఏపార్టీకి మంచివి కావన్న ప్రత్తిపాటి, టీడీపీ శ్రేణుల్లో ఏడాదిన్నరలోనే అసంతృప్తి రావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఆలోచిస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడి నాయకత్వంలో, రాష్ట్రం అన్నిరంగాల్లో వేగంగా అభివృద్ధి చెందితే మూడుపార్టీల శ్రేణులకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని ఈ విషయాన్ని నాయకులు, కార్యకర్తలు గుర్తించాలని ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు కష్టం, లోకేశ్ శ్రమ, పవన్ కల్యాణ్ ఆలోచనలు గ్రహించి, మూడు పార్టీల శ్రేణులు సంయమనం తో, సహనంతో వ్యవహరించాలన్నారు. మనమధ్య అభిప్రాయబేధాలు, మనస్పర్థలు వస్తే అది వైసీపీకి లాభం కలిగిస్తుందని, దాంతో మనందరి భవిష్యత్ కు నష్టం వాటిల్లుంతనే నిజాన్ని గ్రహించాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పరిస్థితి ఆర్థికంగా బాగోలేనందున అభివృద్ధిపనులు చేసేవారికి సంవత్సరంలో బిల్లులు మంజూరవుతాయని, ఎవరూ నష్టపోకుండా చూసే బాధ్యత తనదని ఈసందర్భంగా ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణ చంద్రరావు, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు వెంకట రామిరెడ్డి, సాతులూరు గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.6వేల కోట్లతో ఉమ్మడి జిల్లా త్రాగునీటి ప్రాజెక్టు : ఎంపీ

- పర్రచివర అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే
- బొండాడ రాఘవేంద్రరావు సేవలు అభినందనీయం : ఎంపీ, ఎమ్మెల్యే
- బొండాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పర్రచివరలో వైద్య శిబిరం





**నాగాయలంక: నవంబర్ 28 లక్ష్యం న్యూస్**

ఉమ్మడి కృష్ణాజిల్లా త్రాగునీటి అవసరాలు తీర్చేందుకు రూ.ఆరు వేల కోట్లతో సమగ్ర త్రాగునీటి ప్రాజెక్టు రూపొందిస్తున్నట్లు మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. శుక్రవారం బొండాడ గ్రూప్ చైర్మన్ బొండాడ రాఘవేంద్రరావు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని వారి స్వగ్రామం నాగాయలంక మండలం పర్రచివర గ్రామంలో బొండాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ పర్రచివర గ్రామ అభివృద్ధికి ఇక్కడ కెనరా బ్యాంకు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామ ప్రధాన రహదారి అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధిలో భాగంగా కీలకమైన త్రాగునీటి అవసరాలు తీర్చేందుకు రూ.3వేల కోట్లు జల జీవన్ మిషన్ నిధులు, రూ.3వేల కోట్లు ప్రపంచ బ్యాంకు నిధులతో ఉమ్మడి జిల్లా త్రాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. రూ.5వేల కోట్లతో చేపట్టిన మచిలీపట్నం పోర్టు ఏడాదిలోపు నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. మరో కీలకమైన అభివృద్ధి మచిలీపట్టణం-రేపల్లె రైల్వే లైన్ పనులు ఈ ఐదేళ్లలోనే ప్రారంభించే అవకాశం ఉందన్నారు. స్వతంత్రంగా ఎదగాలంటే ఉండాల్సిన పట్టుదల, క్రమశిక్షణలాంటి గొప్ప లక్షణాలన్నీ కలిగిన రాఘవేంద్రరావు మట్టిలో మాణిక్యంలా యువతకు స్ఫూర్తి ప్రదాత అన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ దివిసీమ ప్రగతికి రాఘవేంద్రరావు ఇక్కడ కూడా పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తే తమ వంతు సహకారం అందిస్తామని ప్రకటించారు. స్ఫూర్తిదాయక విజయాలు సాధించిన రాఘవేంద్రరావు తన స్వగ్రామానికి చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. పర్రచివర గ్రామానికి గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వాడవాడలా చంద్రన్న బాట కార్యక్రమం ద్వారా రూ.అరవై లక్షలు కేటాయిస్తే పనులు పూర్తి కాలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో పర్రచివర పంచాయతీ పరిధిలో రూ.34 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. రూ.2.50 కోట్లతో గణపేశ్వరం - పర్రచివర ప్రధాన రహదారి నిర్మాణం పూర్తి చేశామన్నారు. పర్రచివర - దీనదయాళపురం ప్రధాన రహదారి నిర్మాణానికి రూ.5.52 కోట్లతో ప్రతిపాదన రూపొందించి ఎంపీతో కలిసి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. త్వరలో ఈ రోడ్డు కూడా మంజూరు అవుతుందని తెలిపారు. బొండాడ ఫౌండేషన్ ద్వారా ఫౌండేషన్ చైర్మన్ బొండాడ నీలిమ చేస్తున్న విస్తృత సమాజ సేవా కార్యక్రమాలు అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, రాఘవేంద్రరావు తనయుడు బొండాడ జితిన్ చంద్ర, సీ.ఎఫ్.ఓ భరతం సత్యనారాయణ, సీఈఓ ఆర్.శ్రీనివాసరావు, హెచ్ ఆర్ విభాగం హెడ్ వంగర కుమార్, సీనియర్ నాయకురాలు భోగాది రమాదేవి, డాక్టర్ వంగర శేషగిరిరావు, ఫౌండేషన్ అధికారులు, బొండాడ గ్రూప్ పెద్దలు, ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరంలో మణిపాల్ హాస్పిటల్ వైద్య సిబ్బంది 450 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేశారు. అనంతరం అతిధుల మధ్య బొండాడ రాఘవేంద్రరావు కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఆయనను ఎంపీ, ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు.

# అఖిలపక్షంతో ఆర్డీవో సమావేశం

**చీరాల నవంబర్ 28 (లక్ష్యం న్యూస్)**

త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం చీరాల ఆర్డీవో చంద్రశేఖర నాయుడు, స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలు సమాయత్తం కావాలన్నారు. బూతుల వారీగా ఆయా రాజకీయ పార్టీల వారు వారి ఏజెంట్ల పేర్లను ఇవ్వాలి అన్నారు. అలానే కొత్త ఓటర్ల చేర్పులలో జాప్యం చేయకుండా బాధ్యతగా కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను చేపట్టాలన్నారు. చీరాల మండలంలో 82 పోలింగ్ బూతులు, వేటపాలెం మండల పరిధిలో 69 పోలింగ్ బూతులు, చీరాల మున్సిపాలిటీ పరిధిలో 67 పోలింగ్ బూతులు ఉన్నాయని వివరించారు. ఏవైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఏ ఏ మండలాలలో ఎంతమంది ఓటర్లు ఉన్నారో, ఎంతమంది పురుష ఓటర్లు, ఎంతమంది మహిళా ఓటర్లు ఉన్నారో అన్న గణాంకాలను ఆర్డిఓ వివరించారు. కార్యక్రమంలో ఆర్డీవో తో పాటుగా చీరాల ఎమ్మార్వో గోపికృష్ణ, మునిసిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, జనసేన పార్టీ నుండి గూడూరు శివరాం ప్రసాద్, కడలి లక్ష్మణ్, బీఎస్పీ పార్టీ నుండి భగత్ సింగ్, తెలుగుదేశం పార్టీ నుండి కీర్తి ప్రసాద్, భారతీయ జనతా పార్టీ నుండి పింజల భరణి రావు, కాంగ్రెస్ పార్టీ నుండి షేక్ అలీమ్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# మహాత్మా జ్యోతిరావ్ పూలేకు పూలమాలవేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ::ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్టణం,లక్ష్యం ప్రతినిధి నవంబర్ 28 : మహాత్మా జ్యోతిరావ్ పూలేకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ నివాళులర్పించారు. శుక్రవారం పూలే వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక నౌరోజీ రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. జాతికి పూలే చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులని పేర్కొన్నారు. మహిళల కోసం, స్త్రీవిద్య కోసం విశేషంగా కృషి చేశారన్నారు. సమాజంలో సమానత్వాన్ని పెంపొందించేందుకు తమవంతు ప్రయత్నాలు చేశారని, ఆయన అడుగుజాడలు అందరికీ ఆదర్శనీయమని, స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ శాఖ అధికారిణి రాజేశ్వరి, ఇతర అధికారులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పూలేకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# జగన్ పాపాల పాలన.. నేటికీ పేదల్ని శాపంలా పీడిస్తోంది : ప్రత్తిపాటి

**-గత అవినీతి మంత్రి డబ్బుకోసం చిలకలూరిపేటలో చేసిన పాపాలు ప్రజల్ని ఇప్పటికీ వేధిస్తున్నాయి.**
**-ధనార్జనే ధ్యేయంగా దిగువ, మధ్యతరగతి ప్రజల్ని అక్రమ లేఅవుట్లతో మోసగించి ముఖం చాటేశారు.**
**-ప్రజాసమస్యల పరిష్కార వేదిక (ప్రజాదర్బార్) లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, మీడియాతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**





**జగన్ పాలన పేదలకు శాపంగా మారింది. పేదల పేరు చెప్పి జగన్ రాష్ట్రాన్నే కొల్లగొట్టాడు.**



చిలకలూరిపేట నవంబర్ 28లక్ష్యంన్యూస్

167 ఏ జాతీయ రహదారి విస్తరణతో రైతులకు జరిగిన నష్టం గత పాలకుల పాపాల ఫలితమేనని, రోడ్ల కోసం భూములు, స్థలాలు, ఇళ్లు ఇచ్చిన వారికి అన్యాయం జరగడాన్ని సహించబోమని, అవసరమైతే టోల్ వసూలు కాలపరిమితి పెంచైనా రైతుల్ని ఆదుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శుక్రవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (ప్రజాదర్బార్) నిర్వహించిన ప్రత్తిపాటి.. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడారు.

**గత ప్రభుత్వ అరాచకాలు, దోపిడీపైనే ఎక్కువ ఫిర్యాదులు..**

గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలు, దోపిడీపైనే ప్రజల నుంచి ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయన్న ప్రత్తిపాటి, టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో గృహాలను గత ప్రభుత్వం లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో సొంతింటి కోసం ప్రజలు దరఖాస్తులు ఇస్తున్నారన్నారు. కూటమిప్రభుత్వం రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు టిడ్కో సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని, అసంపూర్తిగా ఉన్నఇళ్లను సకాలంలో పూర్తి చేసేలా పనులు ప్రారంభమయ్యాయని ప్రత్తిపాటి చెప్పారు. మార్చి నాటికి అర్హులకు ఇళ్ల కేటాయింపు పూర్తవుతుందన్నారు. జగన్ హాయాంలో కేటాయించిన సెంటు పట్టాల కేటాయింపు, జగనన్న కాలనీల నిర్మాణ సమస్యలపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ఈ ప్రభుత్వంలో తమ సమస్యలు పరిష్కారమవుతాయన్న నమ్మకం ఉండబట్టే ప్రజల నుంచి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయన్నారు.

ఐదేళ్ల జగన్ పాలన పాపాలు పేదలకు శాపంగా మారాయని, పేదల పేరుచెప్పుకొని వారిని ఉద్ధరిస్తున్నట్టు ప్రజల్ని నమ్మించిన జగన్, రాష్ట్రాన్నే కొల్లగొట్టాడని దాని ఫలితమే కూటమిప్రభుత్వంలో ప్రజల నుంచి వెల్లువెత్తుతున్న సమస్యలని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ సహా అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు నిర్వహించే గ్రీవెన్స్ లకు ప్రజలు పెద్దఎత్తున తరలిరావడానికి జగన్ దోపిడీ, అవినీతి, అరాచకాలే కారణమన్నారు.

**భూములపై గీతలు గీసి ప్లాట్లపేరుతో గత అవినీతి మంత్రి కోట్లు కాజేశారు**

చిలకలూరిపేట నియోజకవర్గంలో గతంలో ప్రాతినిధ్యం వహించిన మాజీ అవినీతి మంత్రి ధనార్జనే ధ్యేయంగా అక్రమ లేఅవుట్లను పెంచి పోషించారని, కేవలం భూములపై గీతలు గీసి ప్లాట్లు అమ్ము కొని వారి దారి వారు చూసుకున్నారని ప్రత్తిపాటి చెప్పారు. గత ఐదేళ్లు చిలకలూరిపేట పట్టణానికి చుట్టు పక్కలున్న భూముల్లో అనధికార లేఅవుట్లు, అక్రమ రిజిస్ట్రేషన్లు, అడ్డగోలుగా సాగాయన్నారు. కాలువలు, డొంకలు, వాగులు, వంకలు సహా చివరకు ప్రభుత్వ భూముల్ని కూడా అమ్మకానికి పెట్టేసి కోట్లు కొల్లగొట్టేసి నేడు ప్రజలకు ముఖం చాటేశారని ప్రత్తిపాటి తెలిపారు. వారు చేసిన పాపాల నుంచి తమను కాపాడాలంటూ భూములు కొన్నవారు దిక్కుతోచని స్థితిలో నేడు తమను ఆశ్రయిస్తున్నారని చెప్పారు. మధ్య, దిగువ తరగతి ప్రజల ఆశల్ని సొమ్ముచేసుకున్న గత పాలకుల్ని ఉపేక్షించేది లేదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు.

**గత పాలకుల నిర్లక్ష్య ఫలితమే 167ఏ జాతీయ రహదారి రైతుల సమస్య..**

167 ఏ జాతీయ రహదారి విస్తరణ వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం గత ప్రభుత్వంలో పరిహారం నిర్ణయించలేదని, దాంతో వారు ఇప్పుడు న్యాయం చేయమంటున్నారని ప్రత్తిపాటి చెప్పారు. రైతులకు న్యాయం జరిగేలా, వారికి సంతృప్తికరమైన ధర ఇవ్వాలని, అవసరమైతే టోల్ ఛార్జీలు మరికొన్నాళ్లు పెంచుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. రైతుల సమస్యలపై కలెక్టర్ తో మాట్లాడటం జరిగిందని, గతపాలకుల నిర్లక్ష్యంతో నష్టపోయిన రైతాంగానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. కోర్టులు, చట్టాలున్నాయని రైతుల్ని ఇబ్బందిపెట్టేలా వ్యవహరిస్తామంటే సమస్య ఇంకా జటిలం అవుతుందన్నారు. భవిష్యత్ లో జరిగే రోడ్డు విస్తరణలో కూడా ఏ ఒక్క రైతూ నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ,తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సజీవ శిల్పకళకు వేదికైన కాటూరి ఆర్ట్ గ్యాలరీ



**తెనాలి నవంబరు28 (లక్ష్యంన్యూస్)**

రైతు వ్యవసాయ జీవనం ఉట్టిపడేలా కళారూపాన్ని సజీవ సాక్షాత్కారాన్ని కళ్ళ ముందు ఉన్నట్లుగా తమ ప్రజ్ఞ చూపించిన కాటూరి శిల్పులను వాసవి దేవాలయ పెనుగొండ పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి( బాల స్వామీజీ) అన్నారు. సోమసుందర పాలెం గ్రామంలో గల ఆటోనగర్లో ఉన్న కాటూరి ఆర్ట్ గ్యాలరీని ప్రజ్ఞానంద సరస్వతి శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా కాటూరి ఆర్ట్ గ్యాలరీలోని దాన్యం బండితో వస్తున్న రైతు విగ్రహాన్ని ఆవిష్కరించారు. కాటూరి ఆర్ట్ గ్యాలరీ లో ఉన్న ఐరన్ స్క్రాప్, స్టెయిన్లెస్ స్టీల్, బ్రాంజ్ ,ఫైబర్ విగ్రహాలను ఆసక్తిగా తిలకించారు.కాటూరి తనయులు రవిచంద్ర,శ్రీ హర్ష ఎంతో గొప్ప కళాఖండాలను తయారు చేశారని ప్రశంసించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇక్కడ ఉన్న అన్ని విగ్రహాలను పరిశీలించం ప్రతిదీ జీవకళ తో ఉట్టిపడేలాగా సజీవంగా ఉన్నట్లు శిల్పి కాటూరి తయారు చేశారని కొనియాడారు.అలాగే రైతు, సైనికుడు దేశానికి ఎంతో ముఖ్యమని వారు లేనిదే జీవన గమనం కష్టమని తెలియజేశారు.దేశానికి వెన్నెముక రైతు, అలాంటి రైతు విగ్రహాన్ని ఆవిష్కరించటం చాలా ఆనందంగా ఉందని స్వామీజీ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కళా రత్న కాటూరి మాట్లాడుతూ బ్రాంజ్,ఫైబర్,పంచలోహ,స్టెన్లెస్ స్టీల్,ఐరన్ స్క్రాప్ తో చేసిన విగ్రహాలతో దేశంలోనే పెద్దదైన కాటూరి ఆర్ట్ గ్యాలరీని నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇప్పటికీ ఎంతోమంది ప్రముఖులు ఈ ఆర్ట్ గ్యాలరీని సందర్శించారని, అలాగే 20 టన్నుల ఐరన్ స్క్రాప్ వినియోగించి చత్రపతి శివాజీ మహారాజ్, ఆరు పలకల మండపంలో ఆశినులైనటువంటి విగ్రహాన్ని తయారు చేస్తున్నామని, అది త్వరలోనే పూర్తవుతుందని,అలాగే ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కళాఖండాల్లో కొన్నింటిని కాటూరి ఆర్ట్ గ్యాలరీలో ఉండాలి అనే ఉద్దేశంతో ముందుగా విజయనగరంలోని హంపిలోని శిథిలావస్థలో ఉన్న రథాన్ని పోలిన రథాన్ని తయారు చేస్తున్నట్లు కాటూరి చెప్పారు.అలాగే ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తే మరింత గొప్ప కళాఖండాలు సృష్టిస్తామని తెనాలికే కాకుండా రాష్ట్రానికి శిల్పకళ ద్వారా మరింత పేరు తీసుకొస్తామని కాటూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి దాస ప్రాజెక్ట్ ఛైర్మన్ గోవాడ వాసు, షణ్ముఖ జ్యుయలరీ అధినేత పెనుగొండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.చివరిగా కళా రత్న కాటూరి దంపతులు ప్రజ్ఞానంద సరస్వతి స్వామీజీని పూలమాల మరియు శాలువాతో సత్కరించి, తమ ఆర్ట్ గ్యాలరీకి విచ్చేసినందుకు స్వామీజీకి కళారత్న కాటూరి వెంకటేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా దర్బారులో ఎమ్మెల్యే కొండయ్య



**చీరాల నవంబర్ 28 (లక్ష్యం న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి.4 కార్యక్రమాలలో అంతర్భాగమైన ప్రజా దర్బారు శుక్రవారం చీరాల మండల కార్యాలయ ప్రాంగణంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.బాధితుల నుండి ప్రతి అర్జీని ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించి వెంటనే సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ఈ ప్రజా దర్బారుకి మొత్తం 261 పైగా అర్జీలు రాగా వీటిలో ఇంటి నిర్మాణాలు, స్థలాల కోసం 220, పింఛన్ల కోసం 29, ఇతరత్రా సమస్యలపై 12 అర్జీలు అందినట్లుగా నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కౌతవరపు జనార్ధన్, మునిసిపల్ ఛైర్మన్ మించాల సాంబశివరావు, కౌన్సిలర్లు, అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# టిట్కో గృహాలను పరిశీలించిన

## మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని



**చిలకలూరిపేట నవంబర్ 28 లక్ష్యం న్యూస్**

కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పేదవారి కల టిడ్కో గ్రహాలు.. టిడ్కో గృహాల సమస్యలు పరిష్కారంపై మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఇచ్చిన ప్రత్యేక ఆదేశాల మేరకు 52 ఎకరాలలో ఉన్నటువంటి టిడ్కో గ్రహాలలొ నివసిస్తున్న ప్రజల సమస్యలు స్వయంగా వినతి పత్రాల ద్వారా తెలుసుకున్న ఛైర్మన్ రఫాని సమస్యలను శాసనసభ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

# జ్యోతిరావు పూలే వర్ధంతి

## నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ



చిలకలూరిపేట నవంబర్ 28లక్ష్యంన్యూస్

వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయులు, సామాజిక ఉద్యమకారులు, మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అడపా మోహన్ మాదిగ మాట్లాడుతూ వెనుకబడిన, అణగారిన వర్గాల కోసం జ్యోతిరావు పూలే చేసిన కృషిని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, స్త్రీ విద్య కోసం ఆయన చేసిన అవిశ్రాంత పోరాటాన్ని, సామాజిక మార్పుకు ఆయన వేసిన బలమైన పునాదులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నేటి యువత, సామాజిక కార్యకర్తలపై ఉందని ఆయన ఉద్ఘాటించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.?

# మాక్ అసెంబ్లీలో పాల్గొన్న చల్లపల్లి గురుకుల పాఠశాల విద్యార్థిని పల్లవిలి





**చల్లపల్లి : నవంబర్ 28 లక్ష్యం న్యూస్**

చల్లపల్లి గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న డి.పల్లవి అమరావతిలో జరిగిన మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గం నుంచీ పాల్గొని అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించింది. ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యేగా పల్లవిని ఎంపిక చేయగా, క్రీడల అంశంపై ఎమ్మెల్యేగా మాక్ అసెంబ్లీలో సప్లిమెంటరీ ప్రశ్న ఆడగటంతోపాటు క్రీడాభివృ ద్ధికి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం ఏవిధంగా ఉపయోగపడుతున్నాయో మంత్రి సమాధానం ఇవ్వాలని కోరటం జరిగింది. మాక్ అసెంబ్లీ అనంతరం రాష్ట్ర ఐటి, మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేష్ తో ఫొటోదిగి అభినందనలు అందుకుంది. మాక్ అసెంబ్లీలో చక్కగా ఉపన్యసించిన విద్యార్థి పల్లవిని ప్రిన్సిపాల్ కె.విజయలక్ష్మి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# 366 6 వరోజుకు చేరుకున్న స్వచ్ఛ సుందర చల్లపల్లి ఉద్యమం









**చల్లపల్లి నవంబర్ 28 లక్ష్యం న్యూస్**

స్వచ్ఛ చల్లపల్లి ఉద్యమం 366 6 వ రోజుకు చేరుకుంది ఆనాటి నుండి నేటి వరకు స్వచ్ఛ సైనికులు చల్లపల్లిని సుందర చల్లపల్లి గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తూనే ఉన్నారు చల్లపల్లి కి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్ డాక్టర్ పద్మావతి ల ఆధ్వర్యంలో అతి కొద్ది మందితో చేపట్టిన ఈ ఉద్యమం పంచలంచెలుగా రెట్టింపు అయ్యి మహా ఉద్యమంగా ముందుకు సాగుతుంది చల్లపల్లి ని సుందర చల్లపల్లి గా తీర్చిదిద్దడంలో వైద్యులు, విద్యార్థులు మహిళలు కార్మికులు ఉద్యోగులు ప్రవాస భారతీయులు ధనవంతులు మహిళలు వృద్ధులు చిన్నారుల సైతం భాగస్వాములయ్యారు ఆనాడు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ప్రోత్సాహంతో చేపట్టిన ఈ ఉద్యమం దేశ విదేశాలతో పాటు వివిధ రాష్ట్రాలకు వ్యాప్తి చెందింది స్వచ్ఛ చల్లపల్లిని స్ఫూర్తిగా తీసుకొని అనేక ప్రాంతాలలో స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు పరిసరాల పరిశుభ్రత పై ప్రజలలో అవగాహన పెంపొందించే కార్యక్రమాలను చేపడుతున్నారు అదే విధముగా మచిలీపట్నంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ను సుందరీకరణ చేపట్టే కార్యక్రమాన్ని చేపట్టి అన్ని శాఖల ఉద్యోగులు భాగస్వాములయ్యారు అంతేకాకుండా అనేక ప్రాంతాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలను చేపడుతూ ప్రజలలో అవగాహన పెంపొందించే కార్యక్రమాలను చేపడుతున్నారు. స్వచ్ఛభారత్ దేశంలో జరుగుతుంది అంటే అది ఒక చల్లపల్లిలో అని ఎవరైనా చెప్పక తప్పదు. ఈ నేపథ్యంలో చల్లపల్లి అనేక స్వచ్ఛత అవార్డులను సొంతం చేసుకుంది ఈ ఉద్యమం మరింత అభివృద్ధి చెంది అందరూ స్వచ్ఛత వైపు అడుగులు వేసే విధముగా కృషి చేద్దాం

# ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్‌ను కలిసిన అడపా అశోక్ కుమార్.



**చిలకలూరిపేట నవంబర్ 28 లక్ష్యం న్యూస్**

ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ ను ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ,ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ విజయవాడలో జరిగిన రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర మహాసభ సమావేశంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, అడపా అశోక్ కుమార్ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# నీటి నిల్వల నివారణే దోమల నియంత్రణకు సాధ్యం




**తెనాలి నవంబర్28 (లక్ష్యంన్యూస్)**స్థానిక అయితానగర్ లోని వైవిఆర్ కాలనీనందు ఫ్రైడే్డ్రైడేకార్యక్రమంలో భాగంగామలేరియాశాఖ ఆధ్వర్యంలో ఇంటింటిని సందర్శించి దోమల లార్వాలు పెరుగుటకు అవకాశం ఉన్న మూలాలను తొలగించి అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యాధికారిణి డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి మాట్లాడుతూ నీటి నిలువ లేకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవగాహనతోనే దోమల నిర్మూలన సాధ్యమని ప్రజలు ఎక్కడ నీటిని నిలవలు లేకుండా చూసుకోవడం ద్వారా దోమల యొక్క ఉత్పత్తి తగ్గి వ్యాధుల వ్యాప్తిని అరికట్టడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు. తెనాలి పట్టణ సబ్ యూనిట్అధికారిశ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ ప్రజలు ఇంటి లోపల ఇంటి బయట నీటి నిల్వలు లేకుండా చూసుకొనవలెనని ముఖ్యంగా ఇంటి లోపల ఉండే కూలర్లు ఫ్రిజ్లు మరియు రుబ్బురోలల్లో వర్షపు నీరు గాని లేక ఇతర నీటి నిల్వలు వల్ల కానీ దోమల సంఖ్య వృద్ధి చెందుతాయని తెలిపారు.

ఈకార్యక్రమంలో పట్టణ ఆరోగ్యవిస్తరణాధికారి అందెబాలచంద్రమౌళి, మలేరియా ఆరోగ్యకార్యకర్తలు షేక్ నవీద్ సంకాశరత్ బాబు,మహిళాఆరోగ్య కార్యకర్త వీరంకి అనిత, ఆశాకార్యకర్త కవులూరి అనసూయ, శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ ,శానిటరీ సెక్రటరీ కె. ఊరియాపాల్ , నగర దీపిక కామేపల్లి శిరీష తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి రావు పూలే గొప్ప సంస్కర్త



**గుంటూరు,నవంబరు28(లక్ష్యం న్యూస్)**

జ్యోతి రావు పూలే గొప్ప సమాజ సంస్కర్త అని జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి అన్నారు. జ్యోతి రావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డి.ఆర్.ఓ మాట్లాడుతూ సమాజ సంస్కరణలలో అగ్రగామి, భారతీయ సామాజిక న్యాయ ఉద్యమానికి వైతాళికుడైన మహాత్మా జ్యోతిరావు గోవింద్రావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని పూణేలో జన్మించారన్నారు. చిన్న వయసులోనే అణగారిన వర్గాల స్థితిగతులు ఆయనను కదిలించాయని, చదువుపై ఆసక్తితో ముందుకు సాగిన ఆయన, సమాజంలో విద్యే సమానత్వానికి అసలు మూలం అనేది స్పష్టంగా గుర్తించారన్నారు. 1848లో భార్య సావిత్రీబాయి పూలేతో కలిసి భారతదేశంలోనే తొలి అమ్మాయిల పాఠశాలను ప్రారంభించి, మహిళా విద్యకు కొత్త యుగానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. దళితులు, పేదలు, మహిళలు, అల్పసంఖ్యాక వర్గాల జీవన ప్రమాణాల పెంపు కోసం జీవితాంతం పోరాడిన ఆయన అనేక పాఠశాలలను స్థాపించారన్నారు. పూలే సత్యశోధక సమాజాన్ని ఏర్పాటు చేసి కులవివక్ష, అంధవిశ్వాసాలు, సామాజిక అసమానతలపై గట్టి పోరాటం సాగించారని వివరించారు. తన రచనల ద్వారా బానిసత్వంపై ధైర్యవంతమైన ఆలోచనలను సమాజానికి పరిచయం చేశారని తెలిపారు. మహాత్మా పూలే సేవలు భారతీయ సంస్కర్తలకు, స్వాతంత్ర్యోద్యమ నాయకులకు మార్గదర్శకంగా నిలిచాయన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, విద్యా హక్కు కోసం ఆయన చూపిన దారి నేటికీ దేశానికి ఆదర్శమని, అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితమైన ఆయన సేవలు భారత చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.దుర్గా భాయి, తదితరులు పాల్గొన్నారు.ద

# సినీ నటుడు ఉప్పు రమేష్ కు ఘనంగా సన్మానం



**చిలకలూరిపేట నవంబర్ 28లక్ష్యం న్యూస్**

వీడే మన వారసుడు సినీ నిర్మాత దర్శకుడు హీరో ఉప్పు రమేష్( సినీ నటులు, నిర్మాత, హీరో) కు బీజేపీ కార్యాలయం లో ఘనంగా సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమం లో పల్నాడు జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు నెల్లూరి ఈశ్వర రంజిత్ జిల్లా కార్యవర్గ సభ్యులు వరికూటి నాగేశ్వరావు పట్టణ ప్రధాన కార్యదర్శి సింగరేసు పోలయ్య పట్టణ కార్యదర్శి గుమ్మా బాలకృష్ణ కార్యదర్శి కోమటి వాసు మైనారిటీ మోర్చా పట్టణ అధ్యక్షులు షేక్ మహబూబ్ సుభాని పల్లపు శివయ్య( ఆంధ్రప్రదేశ్ సమైక్య వడ్డెర సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు), వేముల వెంకటేష్ ( 18వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు, మరియు ఆంధ్రప్రదేశ్ సమైక్య వడ్డెర సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు, ఎన్టీఆర్ జిల్లా), మల్లె కృష్ణ ( ప్రముఖ పారిశ్రామికవేత్త ) తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే కు “భారత రత్న”ఇవ్వాలి: డి బి హెచ్ పియస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్

**నరసరావుపేట నవంబర్ 28 (లక్ష్యం న్యూస్)::**

మహాత్మా జ్యోతిరావు పూలే కు భారత రత్న ప్రకటించాలని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పల్నాడు రోడ్ లో గల మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో అసమానతలను తొలగించేందుకు అంటరానితనాన్ని రూపుమాపేందుకు మహాత్మా జ్యోతిరావు పూలే అమితంగా కృషిచేశారని బాల్య వివాహాలు నిషేధించాలని,సతీసహగమనాన్ని రూపుమాపి భర్త చనిపోయిన స్త్రీలు మరో వివాహం చేసుకునే విధంగా కృషి చేశారని “గులాం గిరి”పుస్తక రచన ద్వారా సమాజంలో బానిసత్వాన్ని రూపుమాపేందుకు కృషి చేశారని స్త్రీ విద్యను ప్రోత్సహించారని తెలిపారు. అనంతరం సేవా ఫౌండేషన్



అధ్యక్షులు జి.కన్నారావు మాట్లాడుతూ అంటరానితనంతో మగ్గుతున్న దళితులకు విద్యను అందించేందుకు మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రీ బాయి పూలే ను ప్రోత్సహించి దళిత బహుజనులకు విద్యను అందించి ఆయా వర్గాల పాలిట చదువుల తల్లి గా తీర్చిదిద్దారనితెలిపారు. రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పూనూరి కృష్ణ కుమారి మాట్లాడుతూ స్త్రీ విద్యను, స్త్రీ అభివృద్ధినీ ప్రోత్సహించిన ఘనత మహాత్మా జ్యోతిరావు పూలేదేనని



కొనియాడారు. సమాజంలో స్త్రీలు ఆర్థిక అభివృద్ధికి పూలే చేసిన కృషి వర్ణనాతీతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెయింట్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వంకాయలపాటి రవి, టీడీపీ నాయకులు వెన్నా రవీంద్రారెడ్డి, పల్నాడు జిల్లా బిజెపి మైనార్టీ నాయకులు అమ్మా జిలాని,టీడీపీ నాయకులు వేముల పాండురంగారావు, బీజేపీ భాషా,సతీష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల్ని దేశం గర్వించే స్థానంలో నిలపాలన్నదే లోకేశ్ ఆలోచన : ప్రత్తిపాటి





**-ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యాబోధన విషయంలో రాజీ పడొద్దని విద్యాశాఖ మంత్రి లోకేశ్ పదేపదే చెబుతుంటారు.**

**-నాదెండ్ల మండలం సాతులూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి, ఎమ్మెల్యే అరవిందబాబు.**

**నాదెండ్ల నవంబర్ 28 లక్ష్యం న్యూస్**

మండలం లోని సాతులూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఇరువురూ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించి, కొత్తగా నిర్మించిన డిజిటల్ ల్యాబ్, తరగతి గదిని ప్రారంభించి, విద్యార్థులు.. ఉపాధ్యాయులు.. గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. వ్యవసాయంపై ఆధారపడి బతికే పేద, మధ్య తరగతి కుటుంబాల్లోని విద్యార్థుల్ని దేశం గర్వించే స్థాయిలో తీర్చిదిద్దాలన్న సదుద్దేశంతో, ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు విద్యాశాఖ మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారని, పాఠశాలల అభివృద్ధికి నిధులు కావాలని కోరిన వెంటనే లోకేశ్ వేగంగా స్పందిస్తున్నారని, విద్యార్థులకు ఏ ఇబ్బంది రాకుండా చూసుకోవాలని పదేపదే చెబుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు.

**ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు సొంతనిధులతో విద్యార్థులకు మేలు చేస్తున్నారు..**

విద్యార్థులకు విలువలతోకూడిన బోధనతో పాటు, సాతులూరులోని ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు గోరంట్ల శ్రీనివాసరావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. మంచి భావాలు కలిగిన మంచి ఉపాధ్యాయుడిగా ఆయన పేరుపొందారని, గతంలో కొండవీడులో పనిచేసినప్పుడు రూ.15లక్షల సొంత నిధులతో అక్కడి పాఠశాలను అభివృద్ధి చేసిన గొప్ప వ్యక్తి శ్రీనివాసరావు అన్నారు.



**విద్యారంగాన్ని లోకేశ్ తక్కువ సమయంలోనే సంస్కరించారు : అరవిందబాబు**

ప్రజలంతా ఉమ్మడిగా గతప్రభుత్వంపై గొప్ప పోరాటం చేయబట్టే.. 2024 ఎన్నికల్లో కూటమిప్రభుత్వానికి భారీ మెజారిటీ దక్కిందని నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో దెబ్బతిన్న రాష్ట్ర విద్యారంగాన్ని.. మంత్రి లోకేశ్ తక్కువ సమయంలోనే సంస్కరించారని చెప్పారు.

కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణ చంద్రరావు, బుచ్చారావు, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, సాతులూరు గ్రామ నాయకులు, అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఆదర్శనీయులు జ్యోతిభా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్::విజయ క్రిష్ణన్




**అనకాపల్లి (కలెక్టరేట్ ), లక్ష్యం ప్రతినిధి నవంబరు 28**

మహాత్మా జ్యోతిభా పూలే అందరికీ ఆదర్శనీయులని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. మహాత్మా జ్యోతిభా పూలే 135 వర్ధంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాత్మా జ్యోతిభా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా కలెక్టర్ నివాళులర్పించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతికి పూలే చేసిన సేవలను కొనియాడారు. ఆయన అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులని పేర్కొన్నారు. మహిళల కోసం, స్త్రీ విద్య కోసం విశేషంగా కృషి చేశారని అన్నారు. సమాజంలో సమానత్వాన్ని పెంపొందించేందుకు తమవంతు ప్రయత్నాలు చేశారని, ఆయన అడుగుజాడలు అందరికీ ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ వై. సత్యన్నారాయణ రావు, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి కె.శ్రీ దేవి, సహాయ బిసి సంక్షేమ ఆధికారులు వసతి గృహ సంక్షేమ ఆధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి






**చిలకలూరిపేట నవంబర్ 28లక్ష్యం న్యూస్**

ముఖ్యమంత్రి సహాయ నిధి సాయంతో పేదల ప్రాణాలు నిలబడుతున్నందుకు, వారి కుటుంబాల్లో సంతోషం వెల్లివిరుస్తున్నందుకు కూటమిప్రభుత్వానికి ఎంతో సంతోషంగా ఉందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులు, వారి కుటుంబసభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం.ఆర్.ఎఫ్) చెక్కులు పంపిణీ చేశారు. 47 మంది లబ్ధిదారులకు రూ.21.61 లక్షల విలువైన నగదు చెక్కుల్ని స్వయంగా పంపిణీ చేశారు. అనారోగ్య బాధితులు, వారి కుటుంబసభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి కురసాల కన్నబాబుతో వాసుపల్లి ఆత్మీయ కలయిక







**విశాఖపట్నం,లక్ష్యం ప్రతినిధి నవంబర్ 28:** మాజీ మంత్రి కురసాల కన్నబాబును దక్షిణ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆత్మీయంగా కలిశారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన కన్నబాబును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ముందుకు నడిపించడంలో కురసాల కన్నబాబు చేసిన కృషి కొనియాడారు. కన్నబాబు లాంటి నాయకత్వంలో వైయస్సార్సీపి మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, 41 వ వార్డు అధ్యక్షుడు కోడిగుడ్ల శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు ర్యాయి డేవిడ్ రాజు,జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్,29వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు,స్టేట్ మేధావులు విభాగం సెకరెటరీ ఈతలపాక విజయ్,ఆకుల శ్యామ్, చోడిపిల్లి శివ వైసిపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోసిన ధాన్యాన్ని సురక్షితంగా ఉంచుకోవాలి.

**కర్లపాలెం నవంబర్28లక్ష్యం న్యూస్.** కోసిన ధాన్యాన్ని రైతులు సురక్షితంగా ఉంచుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సుమంత్ కుమార్ అన్నారు. మండలం లోని నర్రావారిపాలెం, పేరలి, సమ్మెటవారిపాలెం గ్రామాల్లో కల్లాల్లో ఆరబోసిన ధాన్యాన్ని శుక్రవారం ఎంపీడీఓ శ్రీనివాసరావు, సుమంత్ కుమార్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సుమంత్ కుమార్ మాట్లాడుతూ నేటి నుండి డిసెంబర్ 1 వరకు తుఫాన్ చెప్పి ఉన్నారు అని ఈ మూడు రోజులు ఎవరు కొత్త కోయవద్దు అని 17 శాతం తేమ ఉన్న ధాన్యాన్ని వెంటనే కనీస మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాలకు వేసుకోవాలని,గొనె సంచులు అవసరమైన వాళ్ళు రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. కోసిన ధాన్యాన్ని సురక్షితంగా ఉంచుకోవాలని అన్నారు, ప్రభుత్వం గ్రేడ్ ఏ రకానికి క్వింటాకు రూ2389 ఉండగా కామన్ రకానికి రూ 2369 కనీస మద్దతు ధర కల్పిస్తుంది అని వివరించారు. హమాలీ ఛార్జీలతో పాటుగా ప్రభుత్వం రవాణా ఛార్జీలు కూడా రైతులకు ఇస్తుంది అని తెలిపారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.



**కల్లాల్లో ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న ఏ ఓ సుమంత్,ఎంపీడీఓ శ్రీనివాసరావు.**

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట నవంబర్ 28లక్ష్యం న్యూస్ చేబ్రోలు మండలం నారాకోడూరు గ్రామ వాస్తవ్యులు నూలు సాంబశివరావు కుమార్తె (నువ్వల వినయ్ సోదరి) వివాహం గుంటూరు నగరంలోని ఏటుకూరు రోడ్ లో గల వివాహ కన్వెన్షన్ నందు జరుగుచుండగా ఆ వేడుకలకు శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై నూతన వధూవరులు హర్ష - వంశీకృష్ణ లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. నారాకోడూరు అంటేనే తెలుగుదేశం పార్టీ కి అడ్డా ఈ సందర్భంగా ఈ వేడుకలో ఆ గ్రామ వాస్తవ్యులైన నూతన వధూవరులు మర్రి రాజశేఖర్ కు తమ గుర్తుగా కీర్తిశేషులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి



తారక రామారావు ప్రతిమని బహుమతిగా అందించారు. ఈ వేడుకలో వారివెంట నువ్వల రోశయ్య, మద్దూరి శ్రీనివాసరెడ్డి, నువ్వల వినయ్ మిత్రులు లండన్ టైలర్ రఫి, మద్దుల చరణ్,చాపలమడుగు విజయ రామారావు, గుమ్మడి మహేష్, సయ్యద్ జమీర్ బాషా, పఠాన్ నిజాముద్దీన్, షేక్ సనావుల్లా, షేక్ సుభాని,షేక్ జావెద్, చింటూ తదితరులున్నారు. వట్టిచెరుకూరు గ్రామ వాస్తవ్యులు బొర్రా మోహనరావు కుమార్తె వివాహం గుంటూరు లాలుపురం హైవే ప్రక్కన గల ఏ ఎస్ ఆర్ కన్వెన్షన్ నందు జరుగుచుండగా ఆ వేడుకకు శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై నూతన వధూవరులు గౌతమి - వెంకట సందీప్ కుమార్ లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## పశ్చిమ లో సఖి రక్ష ,సఖి సురక్ష ఆరోగ్య శిబిరం ప్రారంభం

గుంటూరు నవంబర్ 28 (లక్ష్యం న్యూస్) 35 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు, 55 ఏళ్ళు పైన వయసున్న మహిళలకు ప్రత్యేకంగా, మూడు రోజులపాటు విస్తృత స్థాయి స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.మెప్మా ఆధ్వర్యంలో శుక్రవారం చుట్టుగుంట పోలేరమ్మ దేవస్థానంలో సఖీ రక్ష సఖి సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడారుక్యాన్సర్‌లు, రెస్పిరేటరీ సమస్యలు, షుగర్, లైఫ్ స్టైల్ డిసార్డర్స్, ఎనీమియా వంటి మహిళలు ఎక్కువగా ఎదుర్కొనే ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టి 14 రకాల ముఖ్యమైన హెల్త్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఒక వారం రోజుల్లో ప్రతి మహిళకు వ్యక్తిగత హెల్త్ కార్డు ఇచ్చి, ఏదైనా ఆరోగ్య సమస్యలు కనపడితే నేరుగా ప్రభుత్వం హాస్పిటల్‌కి రిఫర్ చేసి పూర్తి స్థాయి ఫాలోఅప్, చికిత్స అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.అదే విధంగా ఆయుష్మాన్ భారత్ కింద ప్రతి మహిళకు ?5 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం అందుబాటులో ఉండటం ఎంతో ఉపయోగకరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.డ్వాక్రా మహిళల స్వయం సాధికారత కోసం ఈ పథకం మరో భారీ అడుగుగా నిలుస్తుందని, ప్రతిరోజూ కనీసం 600 మందికి టెస్టులు %–% ట్రీట్మెంట్లు అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం ఒక సంవత్సరం పాటు కొనసాగుతుందని, ఇప్పటికే సఖి సురక్ష టీంను ఏర్పాటు చేసే ప్రక్రియ మొదలైందని, టెస్టులు చేసిన ప్రతి మహిళకు పూర్తిస్థాయి చికిత్స అందించేందుకు ప్రభుత్వం నిబద్ధతతోకృషి చేస్తుందని మాధవి వివరించారు



## మహాత్మపూలే 135వ వర్ధంతి ఘనంగా నందిగామ బార్ అసోసియేషన్



**నందిగామ నవంబర్ 28 లక్ష్యం న్యూస్** హాల్లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలతో శ్రద్ధాంజలి ఘటించి, వారు చేసిన సేవలను స్మరించుకున్న న్యాయవాదులు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మాట్లాడుతూ నవయుగ వైతాళికుడు, అంటరానితనం, అస్పృశ్యత నివారణ కొరకు అహర్నిశలు శ్రమించిన మహోన్నతమైన వ్యక్తి అని, బాల్యవివాహాలను సతీసహగమనాన్ని వంటి దురాచాలని ఎదిరించి, మహిళ విద్య, మహిలోద్ధరణ కొరకు నిరంతరం శ్రమించిన మహావ్యక్తి అని,అట్టడుగునా ఉన్న అణగారిన వర్గాల ఉన్న ప్రజల యొక్క జీవన విధానాల్లో నూతన మార్పుల కొరకు నిరంతరం శ్రమించిన గొప్ప అభ్యుదయ వాది అని పేర్కొన్నారు నందిగామ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, బార్ సీనియర్ కౌన్సిల్ చావలి సాంబశివరావు, సీనియర్ న్యాయవాదులు కన్నెగంటి జీవరత్నం,మన్నెం నారాయణరావు, మాజీ ఏపీపీ ఈశ్వర ప్రగడ రంగారావు, మంద వజ్రయ్య, పెనుగొండ రామచంద్ర రెడ్డి, పెసరమిల్లి సురేష్, చెరుకుమిల్లి రామారావు, కొరగంటి రామారావు, కర్ల నాగభూషణం, కోట దేవదాస్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు వివిధ సామాజిక అంశాలపై అవగాహన కల్పించిన పోలీసులు

### మాదక ద్రవ్యాలు వినియోగం వలన కలిగే దుష్ప్రయోజనాలను వివరించిన సీ.ఐ కేవీసతీష్ కుమార్.

విశాఖపట్నం, నవంబర్ 28.(లక్ష్యం న్యూస్ )ఈ రోజు పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి.సతీష్ కుమార్ , తమ పరిధిలోని అల్వార్ దాస్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వివిధ సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా, ఇన్స్పెక్టర్ మొదటగా విద్యార్థులకు క్రమశిక్షణ, మంచి ప్రవర్తన, చదువులో పట్టుదల వంటి అంశాలు భవిష్యత్తును సుసంపన్నం చేస్తాయని వివరించారు.తదుపరి, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉండటం, సేవించడం, రవాణా చేయడం వంటి చర్యలు చట్టప్రకారం తీవ్రమైన నేరాలని తెలిపారు. ఇటువంటి మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, వాటికి సంబంధించిన శిక్షలు, ఉదాహరణలు వివరంగా చెప్పి, వీటి నుండి దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి సంబంధిత ఏవైనా సమాచారం ఉన్న వెంటనే పోలీసులకు తెలియజేయవలసిందిగా కోరుతూ, సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి అని భరోసా ఇచ్చారు.మహిళలపై జరుగుతున్న నేరాలు, వాటికి సంబంధించిన చట్టపరమైన శిక్షలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, ఎవ్వరూ ఇలాంటి నేరాలలో పాల్గొనరాదని, చిన్న తప్పిదం కూడా వారి భవిష్యత్తును దెబ్బతీయగలదని సూచించారు.అలాగే, సైబర్ నేరాలు ఎలా జరుగుతాయి, ఎలాంటి రకాలుగా మోసపోతారు అనే విషయాలను ఉదాహరణలతో వివరించారు. ఓటీపీ లు, బ్యాంక్ వివరాలు, పాస్వర్డు వంటి వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోవద్దని విద్యార్థులకు సూచించారు. ఇంటిలో తల్లిదండ్రులు కూడా పిల్లలకు ఈ అంశాలపై జాగ్రత్తల్ని బోధించవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు.



చివరిగా, రోడ్లపై ప్రయాణించే సమయంలో ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలి, వాటిని పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించగలమని చెప్పి, అవసరమైన సూచనలు అందించారు.కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని పోలీసు అధికారులను ప్రశ్నలు అడిగి సందేహాలు నివృత్తి చేసుకున్నారు.

## జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ::: మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి నవంబర్ 28::** భారతీయ ఆసాంఘిక వ్యవస్థలను ప్రక్షాళన చేయాలని నవతరానికి స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఆయన ఆశయాలు వైఎస్ఆర్సిపి కొనసాగిస్తుందన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకునిజిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దక్షిణ వైఎస్ఆర్సిపి శ్రేణులతో కలిసి పార్టీ కార్యాలయంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా అనే బిరుదు ఇద్దరికే ఉందన్నారు. గాంధీజి తర్వాత పూలే కి మాత్రమే మహాత్మా అని పిలుస్తారన్నారు. మహిళలు కనీసం గడప దాటని రోజుల్లో వారు అక్షరాస్యత పొందాలని ఆయన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి ఉద్యమించారన్నారు. అణగారిన వర్గాలకు మేలు చేయాలన్న ఉద్దేశం తో విప్లవ జ్యోతీ గా అట్టడుగు వర్గాల వెనుకబాటు తనానికి బడుగులు బానిసలుగా ఉండటానికి దోపిడీ, అణిచివేత, వివక్షతను అర్థం చేసుకోవడానికి చదువు లేకపోవడమే కారణం అని అందరికి చదువు ఉండాలనీ భార్య సావిత్రిబాయి పూలే దంపతులు ఎనలేని కృషి చేశారన్నారు. అనిచివేతకు గురవుతున్న కులాలు, ప్రజల పక్షాన పోరాడటమే కాకుండ ఆధిపత్య వర్గాల వితంతువులు పునర్వివాహానికి గొప్ప కృషి చేశారని అలాంటి మహనాయకుడు అడుగుజాడల్లో నడుస్తూ ఆయన చేసినటువంటి త్యాగాలను భవిష్యత్ భావితరాలు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, కార్పొరేటర్లు చెన్నా జానకిరామ్, 41 వ వార్డు అధ్యక్షుడు కోడిగుడ్ల శ్రీధర్ బిపిన్ జైన్, తదితర సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర స్వామి ఆరాధ్య దేవుడైన సింహాద్రి అప్పన్న స్వామి నిత్య కళ్యాణం







**సింహాచలం, లక్ష్యం ప్రతినిధి నవంబర్ 28::** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట నవంబర్ 28 లక్ష్యం న్యూస్** పట్టణం ఎన్టీఆర్ కాలనీ వాస్తవ్యులు వినుకొండ రవికుమార్ (అక్కయ్య) కుమార్తె వివాహం నరసరావుపేట పట్టణంలోని విజయ శ్రీ గ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు జరుగుచుండగా ఆ వేడుకకు శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై నూతన వధూవరులు వందన–శివ సూర్య సత్యసాయి మోహన్ గణేష్ లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈవేడుకలో వారివెంటపోటు శ్రీనివాసరావు, నిడమానూరి హనుమంతరావు తదితరులున్నారు.నాదెండ్ల మండలం చందవరం గ్రామ వాస్తవ్యులు గొంటు లక్ష్మీరెడ్డి కుమారుని వివాహం సాతులూరు గ్రామంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపము నందు జరుగుచుండగా ఆ వేడుకకు శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై నూతన వధూవరులు వెంకట అశోక్ రెడ్డి– ఇందిర లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO

# విద్యా వ్యవస్థ పై అనవసర రాద్ధాంతం చేస్తే సహించేది లేదు విఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ గోపాల్

**- కూటమి ప్రభుత్వం లో విద్యావ్యవస్థ లో సమూల ప్రక్షాళన చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్**

**విశాఖపట్నం లక్ష్యం న్యూస్ నవంబర్ 28**



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యావ్యవస్థలో సమూల ప్రక్షాళన చేసి, అనేక మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత రాష్ట్ర విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ కి దక్కుతుంది. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంస్కరణలు, సంక్షేమం చూసి ఓర్వలేక వైఎస్ఆర్సీపీ లేని పోనీ రాద్ధాంతం చేస్తుందివైసీపీ అధికారంలో ఉన్న సమయంలో నాటి ముఖ్యమంత్రి జగన్మోహ రెడ్డి విద్యార్థుల సమస్యలు కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెట్టింది, జీవో నెంబర్ 77 విడుదల చేసి, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడింది జగన్మోహన రెడ్డి కదా కూటమి పాలనలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యార్థుల జీవితాలను మెరుగులు దిద్దుతున్నారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకొని, ఎప్పటికప్పుడు పరిష్కారానికి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారుఐతే వైఎస్ఆర్సీపీ నాయకులు మాత్రం విద్యార్థుల ముసుగులో రోడ్డెక్కి ఆందోళన చేయటం హాస్యాస్పదం. విద్యార్థుల సమస్యలు పరిష్కరించలేని,విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన జగన్మోహన రెడ్డి ఇంటి ముందు, వైఎస్ఆర్సీపీ నేతల ఇళ్ల వద్ద ఆందోళన చేయాలి.విద్యార్థి నాయకులు, విద్యార్థుల ముసుగులో ధర్నాలు చేస్తే చూస్తూ ఊరుకోం అని విఎంఆర్డిఐ చైర్మన్ ప్రణవ్ గోపాల్ అన్నారు

# మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి ఘనంగా నిర్వహణ

**మాచర్ల, నవంబర్ 29: లక్ష్యం న్యూస్**




అణగారిన వర్గాల హక్కులు, సామాజిక సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలను మాచర్ల పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**పూలే సేవలు చిరస్మరణీయం**

దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద వర్గాలు, ముఖ్యంగా మహిళలు విద్యను అభ్యసించడానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అణగారిన కులాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు.దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ, పూలే ఒక సామాజిక విప్లవకారుడని, ఆయన సాంఘిక సమానత్వం కోసం, అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం ఉద్యమించారని తెలిపారు. ఆయన 1848లో పూణేలో మహిళల విద్య కోసం మొట్టమొదటి పాఠశాలను స్థాపించారని గుర్తుచేశారు.

**యువతకు స్ఫూర్తి**

శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలేను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.రజక వృత్తిదారుల సంఘం మాచర్ల నియోజకవర్గం కార్యదర్శి బొడ్డుపల్లి ఈశ్వరయ్య మాట్లాడుతూ, ఈ రోజు మహిళలు విద్యావంతులు అవుతున్నారంటే అది మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల కృషి ఫలితమేనని పేర్కొన్నారు. పూలే వర్ధంతి జరుపుకోవడం తమకు గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జమ్మలమడక మాజీ ఎంపీటీసీ పరిమళ రాజారావు, మహిళా నాయకురాలు కడియం శారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి: విద్యార్థులకు బహుమతుల ప్రదానం



**మాచర్ల : నవంబర్ 29 : లక్ష్యం న్యూస్**

స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, మాచర్లలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం (నవంబర్ 28, 2025) బహుమతి ప్రదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. శ్రీ రామకృష్ణ సేవా సమితి, మాచర్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.రామకృష్ణ మఠం, రాజమండ్రి వారి పర్యవేక్షణలో, శ్రీ రామకృష్ణ సేవా సమితి సౌజన్యంతో నిర్వహించిన 'జాగృతి' పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఉషారాణి గారు బహుమతులు అందజేశారు.

**నవభారత నిర్మాణానికి నాంది పలకాలి**

ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం తమ సమితి ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి స్వామి వివేకానంద సాహిత్యాన్ని అందజేసి, వారికి పరీక్షలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే నైతిక, ఆధ్యాత్మిక విలువలను, ముఖ్యంగా స్వామి వివేకానంద భావాలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. వివేకానంద కలలు కన్న నవభారత నిర్మాణానికి విద్యార్థులే నాంది పలకాలని ఆయన ఆకాంక్షించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఉషారాణి గారు మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, దేశభక్తి, త్యాగం, సేవ వంటి లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. మహానుభావులు కలలు కన్న భారతదేశాన్ని నిర్మించడంలో యువతరం క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రత్నం మేడం, బాలనాగమ్మ, అయోష మేడం తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో వ్యభిచార స్థావరంపై పోలీసుల ఆకస్మిక దాడి.



చిలకలూరిపేట నవంబర్ 28లక్ష్యం న్యూస్

జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు చేపట్టాలనే సూచనలతో, పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్యాంకు కాలనీలోని ఇండిపెండెంట్ హౌస్ నందు వ్యభిచారం జరుగుతుందని విశ్వసనీయ సమాచారం అందిన నేపథ్యంలోఎస్పీఆదేశాల ఆదేశాల మేరకు పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ రమేష్ నేతృత్వంలో సిబ్బందితో కలసి దాడి నిర్వహించరు. వ్యభిచార కార్యకలాపాలలో పాల్గొంటున్న ఐదుగురిని (ఆర్గనైజర్ మహిళను,ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళల)ను అదుపులోకి తీసుకోవడం జరిగింది. అనంతరం వారిని తగిన చట్టపరమైన చర్యల కొరకు పట్టణం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.పల్నాడు జిల్లా వ్యాప్తంగా అసాంఘిక మరియు చట్టవ్యతిరేక కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు పోలీస్ విభాగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందనీ, ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ బి కృష్ణారావు ఐపీఎస్ హెచ్చరించారు.

# ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్

## - ప్రజల వద్దకు పాలన తీసుకు వచ్చిన నాయకుడు సీఎం చంద్రబాబుఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని

**విజయవాడ నవంబర్ 28 లక్ష్యం న్యూస్**





పశ్చిమ నియోజకవర్గం ప్రజాదర్బార్ కి విశేష స్పందన వేలాదిగా ఆర్జీలు సమర్పించిన ప్రజలు ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న ఎంపీ కేశినేని శివనాథ్ అర్జీలు స్వీకరించి ఆ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశంవిజయవాడ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని, పశ్చిమ నియోజకవర్గంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ప్రతి శు క్రవారం ప్రజా దర్బార్ నిర్వహించటం జరుగుతుంది. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజాదర్బార్ వేదికగా నిలుస్తుందని ఎంపీ కేశినేని శివనాథ్ తెలియజేశారు.పశ్చిమ నియోజకవర్గం గణపతి రావు రోడ్డులో గల ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ ప్రజాదర్బార్ నిర్వహించారు.ఈ ప్రజాదర్బార్ లో ఎంపీ కేశినేని శివనాథ్ తో పాటు దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా తో పాటు జిల్లా ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి నుంచి ఎంపీ కేశినేని శివనాథ్ ఆర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీపై సంబంధిత శాఖల అధికారులకు ఎంపీ కేశినేని శివనాథ్ దిశానిర్దేశం చేశారు. సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ ప్రజా దర్బార్ లో ఇళ్లు, ఇళ్ల స్థలాల కోసం ప్రజలు ఎక్కువగా ఆర్జీలు పెట్టుకున్నారు. అలాగే వితంతు పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్లు, వికలాంగులు పెన్షన్లు కోసం ఆర్జీలు వచ్చాయి. పశ్చిమ నియోజకవర్గ వెల్డింగ్ అసోసియేషన్ ఎస్.ఎస్.ఎమ్.ఈ పార్క్ కోసం వినతి పత్రం సమర్పించారు. తమకు గౌరవం వేతనం ఇప్పించాల్సిందిగా కొంతమంది మస్జిద్ ఇమామ్, మౌజాన్ కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ వినతి పత్రం అందించటం జరిగింది. ఎన్టీఆర్ జిల్లా చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం వారు వారి కార్పొరేషన్ ను తొందరగా ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు.

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నాయకులు ఎవ్వరూ ప్రజలకు అందుబాటులో లేరన్నారు. ప్రతి పక్షంలో ప్రజా సమస్యలపై పోరాటం చేసిన తాము...అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి వారం ప్రజాదర్బార్ ద్వారా ప్రజల ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నదే ఐటి,విద్య శాఖల మంత్రి నారాలోకేష్ లక్ష్యమన్నారు. ప్రభుత్వ అధికారులతో కలిసి అర్జీలు స్వీకరించడమే కాకుండా ఆ సమస్యలు వారం, పదిహేను రోజులలోపు పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజా దర్బార్ లో వచ్చిన వేలాది ఆర్జీలను పి.జి.ఆర్.ఎస్ ఆన్ లైన్ ద్వారా వివిధ శాఖలకు పంపించటం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎలక్ట్రిక్ , హెల్త్, కార్పొరేషన్, రెవెన్యూ, సివిల్ సప్లై ప్రభుత్వాధికారులతో పాటు తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య అధ్యక్షుడు సొలంకి రాజు, సీనియర్ నాయకులు గుర్రం కొండ, మాజీ కార్పొరేటర్ ఖాదర్, బంకా నాగమణి, కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య, శాప్ డైరెక్టర్ సంతోష్ కుమార్, పశ్చిమనియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు సుఖాసి సరిత, తెలుగు యువత అధ్యక్షుడు ఆర్. మాధవ, బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు నమ్మి భాను ప్రకాష్, డివిజన్ అధ్యక్షులు కె.అరుణ, పత్తి నాగేశ్వరరావు, శ్యామ్ సుందర్,మురబోయిన రాంబాబు, సురభిబాలు, బొడ్డుపల్లి శ్రీను, జోగేష్, శివశర్మ, లోకేష్, నాగోతి రామారావు, ఈగల సాంబ, కుంచం దుర్గరావు, సుబ్బయ్య, జాహీద్, కుంచం దుర్గరావు, కొండా, నందకుమారి, మురళీ, బడుగు వెంకన్న, క్లస్టర్ ఇన్చార్జ్ భవానీ ప్రసాద్, రేగళ్ల లక్ష్మణరావు, సుబ్బారెడ్డి, ధనేకుల సుబ్బారావు, సుకాసి కిరణ్, సీనియర్ నాయకులు ఎమ్.డి అన్సర్, ముదిరాజ్ శివాజీ, స్రవంతి, చల్లం రాజు సత్రం చైర్మన్ ముదికొండ శివ లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింహాచల క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై ఆలయ అధికారుల సమీక్ష





విశాఖపట్నం , నవంబర్ 28.(లక్ష్యం న్యూస్)సింహాచలం లో డిసెంబర్ 30వ తేదీన జరుగనున్న ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) పండుగ ఏర్పాట్లపై ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీమతి ఎన్. సుజాత ఆధ్వర్యంలో శు క్రవారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీమతి సింగం రాధా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి, ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టి.పి. రాజగోపాల్, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్యులు, సీతారామచార్యులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణ, డి.ఇ. రామరాజు, సహాయకార్యనిర్వహణాధికారులు కె. తిరుమలేశ్వరావు, వాడ్రేవు రమణమూర్తి, పంతం శ్రీనివాస్, పిల్లా శ్రీనివాసరావు, మరియు పర్యవేక్షణ అధికారులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు అత్యంత సులభంగా స్వామివారి దర్శనం కల్పించేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

సాంప్రదాయం ప్రకారం దేవాలయం ఉత్తర ద్వారం నందు వైదిక కార్యక్రమములు నిర్వహించబడతాయి. అనంతరం శ్రీయుత వ్యవస్థాపక ధర్మకర్త వారి దర్శనం అయిన తర్వాత, ఉత్తర రాజగోపురం నుండి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు.

ఉత్తర ద్వార దర్శనాన్ని భక్తులందరూ వీక్షించేలా దేవాలయ ప్రాంగణంలో క్లోజ్డ్ సర్క్యూట్ టీవీలు ఏర్పాటు చేయబడతాయి.

ముక్కోటి ఏకాదశి రోజున భక్తులందరికీ దేవాలయ ప్రాకారంలో ఉచితంగా ప్రసాదం వితరణ చేయబడును. ముఖ్యంగా, భక్తులకు పొంగలి మరియు పులుసు పంపిణీ చేయుటకు నిర్ణయించారు.

విద్యుత్ దీపాలంకరణ, పరిశుభ్రమైన మంచినీటి సౌకర్యం, మరియు పారిశుద్ధ్య పనుల కోసం ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

దేవాదాయ శాఖ నుండి అదనపు సిబ్బందిని మరియు సేవా వాలంటరీలను సమకూర్చుకోవాలని నిర్ణయించారు.

దర్శన సమయములు, క్యూ లైన్ వివరములు మరియు ఇతర సూచనలను ఎప్పటికప్పుడు భక్తులకు తెలియజేసేందుకు గాను, రాజగోపురం నుండి మరియు 'మే ఐ హెల్ప్ యు' కార్యాలయం నందు గల పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ద్వారా కొండపైన మరియు కొండ దిగువన కూడా వినిపించే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

పోలీస్ శాఖ వారి సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయుటకు నిర్ణయించడమైనది.

వైకుంఠ ఏకాదశిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# నందిగామ వంద పడకల ఆసుపత్రి అభివృద్ధి పనుల పరిశీలించిన

## విప్ ఎం ఎల్ ఏ తంగిరాల సౌమ్య





నవంబర్ 28 నందిగామ లక్ష్యం న్యూస్

నందిగామ పట్టణంలోని నందిగామ డివిఆర్ ఏరియా హాస్పిటల్ ప్రాంగణంలో నూతనంగా చేపడుతున్న వంద పడకల ఆసుపత్రి అభివృద్ధి పనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలు మరియు సంబంధిత అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు.

ఈ సందర్భంగా జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిపై అధికారుల నుండి వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే, పనులు నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వంద పడకల ఆసుపత్రి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఆధునిక సదుపాయాలతో ఆసుపత్రిని అభివృద్ధి చేయడం ద్వారా నందిగామ నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు.ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా గ్రామీణ మరియు పట్టణ ప్రాంత ప్రజలకు కూడా సమానంగా వైద్య సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. పనులలో ఎలాంటి నిర్లక్ష్యం తలెత్తకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇతర వైద్యాధికారులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మాలమహానాడు నాదెండ్ల మండల అధ్యక్షుడిగా దార్ల రాయన్న

## నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్



నరసరావుపేట నవంబర్ 28 (లక్ష్యం న్యూస్)::

నరసరావుపేట మాలమహానాడు రాష్ట్ర కార్యాలయం లో ఈరోజు చిలకలూరి పేట నియోజకవర్గం నాదెండ్ల మండలం మల్లయపాలెం గ్రామానికి చెందిన దార్ల రాయన్న ను నాదెండ్ల మండలం మాల మహానాడు అధ్యక్షుడిగా జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ చేతుల మీదగా నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ మాట్లాడుతూ నాదెండ్ల మండలం లో ఉన్న మాల లను చైతన్య పరుస్తూ ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా అంబేద్కరిజాన్ని గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలని మండలంలో మాలలకు జరుగుతున్న అన్యాయంపై పోరాటం చేస్తూ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను వారి చెంతకు చేర్చే విధంగా పనిచేయాలని నియోజకవర్గ జిల్లా రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు మండల అధ్యక్షులుగా ఎంపికైన దార్లరాయన్న మాట్లాడుతూ నాపై పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని మాలల పక్షాన వారి అభివృద్ధికి కృషి చేస్తానని నాకు ఈ పదవికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఉద్యమ జై భీములు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కట్ట ఇన్నయ్య, పూపూరి బాలస్వామి, జంగాల కిషోర్,దార్ల లూర్ద్ రాజు,కొండా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు బాలోత్సవం 3వ పిల్లల పండుగ




**నరసరావుపేట నవంబర్ 28 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు బాలోత్సవం కమిటీ ఆధ్వర్యంలో నేడు, రేపు నరసరావుపేట లోని ఎస్.ఎస్.ఎన్ కళాశాలలో జరగనున్న పల్నాడు బాలోత్సవం 3వ పిల్లల పండుగకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు.అంతరించిపోతున్న దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడంతో పాటు చిన్నారులలో సృజనాత్మకత, దేశభక్తి, అభ్యుదయ భావాలు ఇముడింపజేసేందుకు పల్నాడు బాలోత్సవం పిల్లల పండుగను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఎస్.ఎస్.ఎన్ కళాశాలలో 2 రోజుల పాటు నిర్వహించనున్న పోటీలలో పల్నాడు జిల్లా వ్యాప్తంగా 200 లకు పైగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల నుంచి విద్యార్థులు ఆయా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ప్రదర్శన ఇవ్వనున్నారు. మొత్తం 69 అంశాల్లో జరగనున్న పోటీలు కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికలపై ఏక కాలంలో పోటీలు జరుగుతాయని తెలి పారు. కోలాటం, శాస్త్రీయ నృత్యం, బుర్రకథ, విచిత్ర వేషధారణ వంటి అంశాలు బాలోత్సవంలో ప్రధాన ఆకర్షణ ఉంటాయన్నారు. జూనియర్, సబ్ జూనియర్, సీనియర్ కేటగిరిలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ, బాలోత్సవాల రాష్ట్ర నాయకులకు, పలువురు అధికారులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరీలలో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కోలాటం శాస్త్రీయ నృత్యం, లఘు నాటికలు, బుర్రకథ, విచిత్ర వేషధారణ తదితర కార్యక్రమాలు ప్రదర్శిస్తారు. విద్యార్థులతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు భోజన ఏర్పాట్లు చేశారు. రెండు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో 10 వేల మందికి పైగా విద్యార్థులు పాల్గొననున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనకు సంబంధించి ఇప్పటికే రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో మెడల్స్ సాధించడం అభినందనీయం

జాతీయ స్థాయిలో జరిగే క్రీడల్లో మరింత ఉత్తమ ప్రదర్శన కనబరచాలి
అంకితభావంతో సాధన చేసి నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలి
జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారు




**బాపట్ల నవంబర్ 28(లక్ష్యం న్యూస్)**
జాతీయ స్థాయిలో జరగనున్న క్రీడల్లో మరింత ఉత్తమ ప్రదర్శన కనబరచాలని జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారు విద్యార్థులకు సూచించారు. 2025 నవంబర్ నెలలో శ్రీకాకుళం, కోనసీమ జిల్లాల్లో జరిగిన రాష్ట్ర స్థాయి 69వ ఎస్‌జిఎఫ్ఐ క్రీడా పోటీలలో మెడల్స్ సాధించిన బాపట్ల పట్టణంలోని లిటిల్ ఏంజెల్స్ పాఠశాల విద్యార్థులు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎస్పీ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని జిల్లా ఎస్పీ గారు మెడల్స్‌తో సత్కరించి అభినందించారు.9వ తరగతి చదువుతున్న జి. బాల సాయి మణిదీప్ శ్రీకాకుళం జిల్లా పలాసలో జరిగిన అథ్లెటిక్స్‌లో 400 మీటర్ల పరుగుపందెంలో అండర్%-%14 కేటగిరీలో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించాడు. కోనసీమలో జరిగిన ఫెన్సింగ్ క్రీడలో అండర్%-%17 కేటగిరీలో 10వ తరగతి చదువుతున్న ఎస్. కిరణేశ్వర రెడ్డి గోల్డ్ మెడల్ సాధించాడు. 9వ తరగతి చదువుతున్న వి. ప్రణతి లక్ష్మి సాయి శ్రీ అండర్%-%17 కేటగిరీలో బ్రాంజ్ మెడల్ సాధించింది. వీరు 2024 నవంబరులో నంద్యాలలో జరిగిన రాష్ట్ర స్థాయి 68వ ఎస్‌జిఎఫ్ఐ పోటీలలో కూడా బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ ముగ్గురు విద్యార్థులు డిసెంబర్ నెలలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరగనున్న 69వ జాతీయ స్థాయి ఎస్‌జిఎఫ్ఐ క్రీడా పోటీలకు అర్హత సాధించారు.నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలంటే అనునిత్యం అంకితభావంతో సాధన చేస్తేనే విజయాలు సాధించగలమని జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారు విద్యార్థులకు తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో మెడల్స్ సాధించిన లిటిల్ ఏంజెల్స్ పాఠశాల విద్యార్థులను ఆయన హృదయపూర్వకంగా అభినందించారు. విజయం సాధించే నైపుణ్యాన్ని, క్రమశిక్షణను విద్యార్థుల్లో పెంపొందించిన పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలు మన శారీరక దృఢత్వాన్నే కాకుండా మనసుకు ప్రశాంతతను, ఏకాగ్రతను, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, విద్య జ్ఞానాన్ని అందించి భవిష్యత్తును నిర్మించే శక్తిని ఇస్తుందని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా ప్రావీణ్యతను సాధించిన విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకునే సామర్థ్యం పెంపొందించుకుంటారని తెలిపారు. జాతీయ స్థాయిలో జరగనున్న క్రీడా పోటీలలో కూడా ఇదే విధంగా అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా ప్రతిష్టను మరింతగా పెంచాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జి. రమేష్, పి.ఇ.టి ఆర్. గోపీచంద్, ఇతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజారోగ్యానికి పెద్ద పేట



**గుంటూరు నవంబర్ 28 (లక్ష్యం న్యూస్)** .రాష్ట్ర ప్రజల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం పాత గుంటూరు శుద్ధపల్లి డొంకలో ముఖ్యమంత్రి ఆరోగ్య సహాయ నిధి చెక్కులను స్థానిక బాధితులకు అందించారు .ఈ సందర్భంగా నసీర్ మాట్లాడారు. రాష్ట్ర మొత్తం మీదవేలాదిమందికి ఆరోగ్య భద్రత కల్పిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. గుంటూరు తూర్పులో ఇప్పటివరకు ఆరోగ్య నిధి కోసం సుమారు 6 కోట్ల రూపాయలను సీఎం హెల్త్ రిలీఫ్ ఫండ్ నుండి అందించడం జరిగిందన్నారు. అనారోగ్యంతో ఉండి ముఖ్యమంత్రి సహాయంతో చికిత్స పొంది, నేడు చెక్కులు పొందడం బాధితులకు వరమన్నారు. ప్రజల ఆరోగ్యానికి, కుటుంబ ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం విశేష ప్రాధాన్యత నిస్తుందని ,ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పయనిస్తుందని నజీర్ వివరించారు.

# ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవుడైన సింహాద్రి అప్పన్న స్వామివారిని దర్శించుకున్న:: విశాఖ నగర మేయర్

## పీలా శ్రీనివాస్ రావు దంపతులు



సింహాచలం, లక్ష్యం ప్రతినిధి నవంబర్ 28::
-విశాఖపట్నం నగర మేయర్ పీలా శ్రీనివాస్ రావు తమ సతీమణితో కలిసి సింహాచలం శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామివారిని దర్శించుకున్నారు.-ఆలయానికి విచ్చేసిన మేయర్ దంపతులకు ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి కె. తిరుమలేశ్వరరావు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.-మేయర్ దంపతులు ముందుగా కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు.-అనంతరం వారు శ్రీశ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.-దర్శనం పూర్తైన తర్వాత ఆలయ వేద పండితులు మేయర్ దంపతులకు ఆలయ మర్యాదలతో వేద ఆశీర్వచనం అందించారు.-అనంతరం, స్వామివారి శేష వస్త్రంతో వారిని సత్కరించారు.-ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి కె. తిరుమలేశ్వరరావు పర్యవేక్షణ అధికారి బి. సత్య శ్రీనివాస్ మేయర్ దంపతులకు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# అనకాపల్లి పోలీసు సిబ్బంది సంక్షేమమే మా ప్రాధాన్యం - జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, లక్ష్యం ప్రతినిధి నవంబర్ 28:**



అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖలో 'పోలీసు వెల్ఫేర్ డే' ను ఈ రోజు జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, స్వయంగా పాల్గొని, పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది వ్యక్తిగత, కుటుంబ మరియు వృత్తి సంబంధిత సమస్యలను తెలుసుకుని, వాటికి తక్షణ పరిష్కారాలను అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం."పోలీసు సిబ్బంది శ్రేయస్సు మా శాఖ యొక్క అత్యంత ముఖ్య లక్ష్యం. రోజువారీ కఠిన విధులు నిర్వహించే సిబ్బందికి పూర్తి స్థాయి మద్దతు ఇవ్వడం, వారి ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం మరియు సేవా అవసరాలపై నిరంతర శ్రద్ధ చూపడం మా బాధ్యత. సిబ్బంది సమస్యలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించడం మా ప్రధాన కర్తవ్యంగా భావిస్తున్నాం" అని అన్నారు.వెల్ఫేర్ డే సందర్భంగా ఎస్పీ ప్రతి సిబ్బందిని వ్యక్తిగతంగా కలిసి, వారు తెలిపిన సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత శాఖాధికారులకు వెంటనే పంపించారు. అందరికీ అవసరమైన చర్యలు త్వరితగతిన తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.అలాగే ఎస్పీ మాట్లాడుతూ"పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం నేను ఎప్పుడూ అందుబాటులోనే ఉంటాను. ఏ సమస్య అయినా ఎలాంటి సంకోచం లేకుండా తెలియజేయాలని కోరుకుంటున్నాను. మీ ధైర్యం, నిబద్ధత, సామర్థ్యాన్ని పెంపొందించేందుకు మన వెల్ఫేర్ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం పోలీసు సిబ్బందిలో నమ్మకం, ఉత్సాహం పెంచి, సేవా భావంతో మరింత సమర్థంగా పనిచేయడానికి ప్రేరణనిచ్చింది.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

-పాల్గొన్న బీసీ సంఘం నాయకులు



**బాపట్ల రూరల్ నవంబర్ 28(లక్ష్యం న్యూస్)**
బాపట్ల మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఛీల్ రోడ్డులో గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన బీసీ సంఘాల నాయకులు
ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పూలే విగ్రహానికి పూలమాలలు వేసి తమ గౌరవాన్ని ప్రకటించారు.
ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల, మహిళల అభ్యున్నతికి, విద్య కోసం చేసిన కృషిని, ఆయన సేవలను కొనియాడారు. కుల వివక్ష, అంటరానితనంపై ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన చూపిన మార్గంలో పయనించాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ బీసీ సంఘాలకు చెందిన నాయకులు, సభ్యులు, అభిమానులు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలు బీసీ సంఘాల నాయకులు పూలే అభిమానులు %+ూ% గౌడ్, బాపట్ల రవికుమార్ ,ఉప్పాల మురళి చేజర్ల సతీష్, కొమ్మన బోయిన మణి యాదవ్, రెడ్డి సుబ్బారావు మద్దిబోయిన తాతయ్య ,మేధ శ్రీనివాసరావు చీమకుర్తి కృష్ణ చైతన్య, మాల్యాద్రి మారం రవికుమార్ , ఎల్లావుల సాహిత్ యాదవ్ కోమ్మన బోయిన ఫణి ,కాంద్రు శరత్ కుమార్, బోయిన సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

# పూలే బాటలో పైనిద్దాం



గుంటూరు నవంబర్ 28 (లక్ష్యం న్యూస్) :మహాత్మ జ్యోతిరావు పూలే 136వ వర్ధంతి కార్యక్రమం నగరంలో ఘనంగా జరిగింది .మార్కెట్ కూడలిలోని టీబి ఆవరణలో గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద జరిగిన వర్ధంతి కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజా దళిత సంఘాల నాయకులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.తొలుత ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, రామాంజనేయులు డిప్యూటీ మేయర్ సజల ,మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ తదితరులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనా దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. పూలే చూపిన బాటలో అందరం పయనిద్దామని పిలుపునిచ్చారు .అలాగే వైయస్సార్ కాంగ్రెస్ కు చెందిన మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ యేసు రత్నం ,స్థానిక 23 వ డివిజన్ వైసీపీ నేత వై కోటి తదితరులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .సమ సమాజం కోసం పూలే చేసిన కృషి ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమన్నారు. పూలే ఆశయ సాధనకు వైసిపి కట్టుబడి ఉందని అంబటి రాంబాబు, యేసు రత్నం, కోటి పేర్కొన్నారు.బీసీల అభ్యున్నతికి పెద్దపీట వేసిన ఘనత జగన్ దేనిని ప్రకటించారు. అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం నేతలు నీలాంబరం, భగత్ సింగ్, జూపూడి శ్రీనివాసరావు, సురేష్, సముద్రాల కోటేశ్వరరావు, సత్యం, సునీల్ తోపాటు, బిజెపి నాయకులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పూలే సాగించిన సమానత్వం పోరాటం తమకు స్ఫూర్తిదాయకమన్నారు. పూలే బాటలో నడిచి హక్కులు కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. అలాగే బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశం శంకర్రావు, క్రాంతి కుమార్, కన్నా మాస్టారు తదితరులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ,శ్రీ విద్య కోసం పూలే సాగించిన పోరాటం తమకు ఆదర్శనీయమన్నారు. ఆయన బాటలో పురోగమించి బడుగుల రాజ్యాధికార సాధనకు పోరాడుతామని ప్రకటించారు.అలాగే బీసీ సంఘం నేతలు దేవుళ్ళ వెంకట్, సాంబయ్య, రాజేశ్వరి తదితరులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బలహీన వర్గాల హక్కుల కోసం సమానత్వం కోసం స్త్రీల విద్య ఉన్నతి కోసం పూజ చేసిన కృషి ఆదర్శప్రాయమన్నారు. ఆయన బాటలో చైతన్యవంతంగా పురోగమిస్తామని ప్రకటించారు

# ఫోటో జర్నలిస్ట్ నాగేశ్వరరావుకు జాతీయ స్థాయిలో అవార్డు: వాసవి క్లబ్ సన్మానం




మాచర్ల : నవంబర్ 29 లక్ష్యం న్యూస్
'సీనియర్ ఫోటో జర్నలిస్ట్ పుట్ల నాగేశ్వరరావుకు జాతీయ స్థాయిలో అవార్డు లభించడం అరుదైన గౌరవమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 204 ఏ వైస్ గవర్నర్ మేడం నాగేశ్వరరావు, వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా నేషనల్ జర్నలిస్ట్ వెల్ఫేర్ బోర్డ్ (ఒడిశా) ఆధ్వర్యంలో భువనేశ్వర్‌లో నాగేశ్వరరావు ఈ జాతీయస్థాయి పురస్కారాన్ని అందుకున్నారు.
**ఘనంగా అభినందన** ఈ నేపథ్యంలో, స్థానిక వాసవి క్లబ్ కార్యాలయంలో శుక్రవారం పుట్ల నాగేశ్వరరావును వాసవి క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆయనకు శాలువా, మెమొంటోలను అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, జర్నలిజం రంగంలో నాగేశ్వరరావు చేసిన కృషికి తగిన గుర్తింపు లభించిందని ప్రశంసించారు. ఈ అవార్డుతో ఆయనకు మరింత బాధ్యత పెరిగిందని, భవిష్యత్తులో ఇదే ఉత్సాహంతో పనిచేసి మరెన్నో అవార్డులు పొందాలని కోరారు. ఏ రంగంలోనైనా కష్టపడితే తప్పకుండా గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.పేపర్ బాయ్ స్థాయి నుండి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ స్థాయికి ఎదగడం ఎంతో అభినందనీయమని వక్తలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ వ్యవస్థాపక అధ్యక్షులు తిరివీధుల వెంకట నాగేశ్వరరావు, సభ్యులు పందిరి శ్రీనివాసరావు, బచ్చు రాజ్‌కుమార్, పందిరి నరసింహారావు, బత్తుల వీర బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# కుప్పగంజి వాగు నుండి నీటి మళ్లింపు పథకానికి మరమ్మత్తులు చేయండి రైతు, ప్రజా సంఘాలు డిమాండ్





**నరసరావుపేట నవంబర్ 28 (లక్ష్యం న్యూస్):::**
కుప్పగంజి వాగు నుండి నీటి మళ్లింపు పథకానికి మరమ్మత్తులు చేపట్టి చిన్న, సన్నకారు రైతులకు చెందిన 700 ఎకరాలకు సాగు నీరు సక్రమంగా అందుతుందని రైతు, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు కామినేని రామారావు ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు కుప్పగంజి వాగు నీరు మళ్లింపు పథకం కింద సాగవుతున్న పంట పొలాలు పరిశీలించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ నరసరావుపేట మండలం కేతిముక్కల అగ్రహారం వద్ద గల కుప్పగంజి వాగు నుండి కె.అగ్రహారం, గుంట గార్లపాడు, రంగారెడ్డిపాలెం ములకలూరు, జొన్నలగడ్డ గ్రామాలలో 700 ఎకరాలు నీటి డైవర్షన్ కాల్వ క్రింద పంటలు సాగు చేస్తున్నారన్నారు. నీటి మళ్లింపు పథకానికి మరమ్మత్తులకు గురై పంట పొలాలకు సక్రమంగా సాగు నీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రస్తుతం వరి, మిర్చి, మొక్కజొన్న, తదితర పంటలు బెట్ట దశలో ఉండి ముడత వచ్చి ఎండిపోయే దశలో ఉన్నాయన్నారు. ఎకరాకు రూ 50 వేల వరకు మిర్చికి, 30 వేలు వరకు మొక్కజొన్న పెట్టుబడులు పెట్టారన్నారు. కాలువ సక్రమంగా లేక నీరు కిందికి రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మిర్చి రైతులు ఎకరాకు రూ 1 వెయ్యి, మొక్కజొన్న ఇతర పంటలు సాగు చేసిన రైతులు రూ 500/- చందాలు వేసుకుని కాల్వ మరమ్మత్తులు చేసుకుంటున్నారన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు,
ఇరిగేషన్ శాఖ అధికారులు సందర్శించి పూర్తి స్థాయిలో కాల్వ మరమ్మత్తులు చేపట్టి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని చందాలు వేసుకుని పనులు చేయించుకున్న రైతులకు తిరిగి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిడియం రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, బిసి సంక్షేమ సంఘం నాయకులు బాదుగున్నల శ్రీనివాసరావు, నీటి సంఘాల అధ్యక్షులు కొరిటాల గోపాలరావు, రైతులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే కి ఘన నివాళి

లక్ష్యంన్యూస్ గుంటూరు



భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో, ఈరోజు 28 నవంబర్ 2025 శుక్రవారం, గుంటూరు హిందూ కాలేజ్ నాలుగు కూడళ్ళ సెంటర్ వద్ద గల, మహాత్మ జ్యోతిరావు పూలే గారి విగ్రహం వద్ద , వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. వారు భారతదేశంలో విద్యా వ్యాప్తి కొరకు అచంచలమైన కృషి చేశారు, అలాగే కుల వ్యవస్థ నిర్మూలనకు, అసమానతులను రూపుమాపడానికి, సమాజాన్ని బహుజనులకు అండగా ఉండే విధంగా చైతన్యాన్ని రగిలించారు, వారి భార్య అయినటువంటి సావిత్రిబాయి పూలే గారు కూడా మహిళల విద్యావ్యాప్తి కొరకు, సాయంత్రం వేళల యందు, అట్టడుగు వర్గాల మహిళలు పనులకు వెళ్లి వచ్చిన తర్వాత, సాయంత్రం పూట పాఠశాలలను ఏర్పాటు చేసి, మహిళలకు, బాలికలకు విద్యా వ్యాప్తిని కలిగించి, సమాజ హితం కొరకు ఎంతో పాటుపడినటువంటి మహనీయ దంపతుల కుటుంబం వారిది. భారతదేశ చరిత్రలో లిఖించదగినటువంటి ఒక అధ్యాయం వీరు. అటువంటి మహనీయులను స్మరించుకుంటూ, వారికి భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా తరపున నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసరావు, దేసు సత్యనారాయణ, ఓబీసీ మోర్చా జిల్లానాయకులు మోతే శేషగిరి ,కామేపల్లి వెంకటేశ్వర్లు, జితేంద్ర గుప్తా, మండల ఓబీసీ నాయకులు మల్లాల లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి సురేష్ జైన్, నాయకులు శ్రీనివాసరావు, బాబురావు, వెంకటేశ్వర్లు, మరియు అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయటం జరిగినది.